

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 66 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 18 అక్టోబర్ 2026 | వెల : 4/-

# విద్యుత్ డిమాండ్‌పై ప్రత్యేక దృష్టి

- నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో చైతన్యం కల్పించండి!
- యువ కళాకారులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు..
- ఎల్‌నినో ప్రభావంతో అక్టోబర్‌లోనే పెరిగిన విద్యుత్ డిమాండ్
- నీరు, విద్యుత్ పొదుపుపై సినీ ప్రముఖులు ప్రచారం చేయాలి
- యువ ఫిల్మ్ మేకర్స్‌కు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికల ప్రదానం
- ప్రతిభ ఉంటే యువతను ఆపలేరు: ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు

ప్రజల్లోకి బలమైన సందేశం తీసుకెళ్లాలి



హైదరాబాద్

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు యువ కళాకారులు ముందుకు రావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాజంలో ప్రజలకు చేరువయ్యేలా సందేశాలను అందించడంలో సినీ పరిశ్రమకు, యువ దర్శకులకు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు విశేషమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వాతావరణ మార్పుల

- మిగతా3లో



## న్యాయం కోసం నిలబడండి

- విద్యార్థులకు సీజేఐ సూర్యకాంత్ సూచన
- న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు న్యాయం కోసం నిలబడాలి
- రాజ్యాంగ విలువలను కాపాడాలని
- భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ సూచన
- వృత్తిలో నిజాయతీగా ఉంటూ, ఇతరుల సమస్యలను అర్థం చేసుకోవాలి



## సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

- సీఆర్పీఎఫ్‌లో లాన్స్ నాయక్, నాయక్ ర్యాంకుల పునరుద్ధరణకు యోచన
- జవాన్ల పదోన్నతుల్లో జాప్యాన్ని తగ్గించేందుకు కీలక ప్రతిపాదన
- దాదాపు 30 ఏళ్ల క్రితం రద్దయిన ర్యాంకులను మళ్లీ తెచ్చేందుకు కసరత్తు
- త్వరలో దళంలో చేరనున్న అగ్నివీరులకు లబ్ధి చేకూర్చే అవకాశం
- దేశవ్యాప్తంగా సైనిక్ సమ్మేళన్ల ద్వారా అభిప్రాయ సేకరణకు ఆదేశం



## ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు

- ఎల్‌నినో తెచ్చిన ముప్పు
- ఫిబ్రవరిలోనే వేసవి ప్రారంభం!
- ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ నివేదిక వెల్లడి
- 1901 తర్వాత అత్యంత వేడినెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది.
- ఎల్‌నినో ప్రభావంతో ముందుగానే వేసవి ప్రారంభం

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయన నివేదిక వెల్లడించింది. అలాగే 1901 తర్వాత అత్యంత వేడి నెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది. ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు తలెత్తుతాయని క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ నివేదించింది. 1950 తర్వాత భారతదేశానికి ప్రస్తుత ఎల్‌నినో అత్యంత తీవ్రమైన ముప్పుగా పరిణమించిందని, ఇప్పటికే వర్షపాత

- మిగతా3లో

## యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం

- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామికే మళ్లీ పగ్గాలు!
- యూపీ, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకత్వంపై స్పష్టత
- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి సారథ్యంలోనే బరిలోకి
- నాయకత్వ మార్పు ఉంటుందన్న ఊహాగానాలకు చెక్ పెట్టిన అధిష్ఠానం
- లోక్‌సభ ఫలితాల తర్వాత యూపీ నాయకత్వంపై ప్రత్యేక దృష్టి
- త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం



## హనుమకొండలో ఐటీ టవర్స్



- శుభవార్త చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు
- హనుమకొండ ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు శుభవార్త
- హన్మకొండలో ఐటీ టవర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన
- తాజాగా హనుమకొండలో మంత్రి పర్యటించారు
- ఈ సందర్భంగా టీ స్టాల్ దగ్గర టీ తాగుతూ యువకులతో ముచ్చట

హైదరాబాద్

ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించడంతో పాటు మత్తుకు దూరంగా ఉండాలని పిలుపునిస్తూ హనుమకొండలో నిర్వహించిన మారథాన్‌లో ఓరుగల్లు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. నాయిని విశాల్ ట్రస్ట్ చైర్మన్ మీూా నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ మారథాన్‌లో మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు. యువతతో కలిసి రన్నింగ్‌లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు.. బాలసముద్రంలో ఓ టీస్టాల్ వద్ద ఆగి సరదాగా గడిపారు. టీ తాగుతూ సెల్ఫీలు దిగి సండి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు

- మిగతా3లో



## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత

- బలూచిస్థాన్‌లో 20 మంది పోలీస్ రిక్రూట్‌లను అపహరించిన సాయుధులు
- ఇది బలోచ్ వేర్పాటువాదుల పనేనని అనుమానం
- రాష్ట్రంలో బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాలపై తీవ్ర ఆరోపణలు
- పాక్ భద్రతా బలగాల ఆధీనంలో పలువురు టీచర్ల మృతి చెందినట్లు ఆరోపణలు
- మస్తుంగ్ జిల్లాలో గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పాక్ సైన్యం

## దుర్గా పూజా మండపంలో తొక్కిసలాట.. 17 మంది మృతి

- కోల్‌కతాలో పండుగ వేళ పెను విషాదం.. వర్షంతో ఒక్కసారిగా పెరిగిన రద్దీ
- 25 మందికి పైగా గాయాలు.. ఆసుపత్రులకు క్షతగాత్రుల తరలింపు

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దుర్గా పూజా వేడుకల వేళ తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగాన్ సార్వజనీన దుర్గా పూజా మండపం వద్ద శనివారం సాయంత్రం భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరగడంతో తొక్కిసలాటలాంటి పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో 17 మంది మృతి చెందినట్లు పలు వార్తా నివేదికలు వెల్లడించగా, పలువురు గాయపడినట్లు సమాచారం. అయితే ఘటన జరిగిన సమయంలో మృతుల సంఖ్యపై అధికారిక ధ్రువీకరణకు సంబంధించి నివేదికల్లో వ్యత్యాసాలు కనిపించాయి. మరోవైపు, కనీసం 25 మంది గాయపడినట్లు పోలీసులు వెల్లడించినట్లు వార్తా సంస్థలు పేర్కొన్నాయి. క్షతగాత్రులను కోల్‌కతా మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పండుగ వేళ చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది.

### వర్షం మొదలవడంతో ఒక్కసారిగా ముందుకు కదిలిన భక్తులు

దుర్గా పూజ సందర్భంగా చోర్‌బగాన్ మండపానికి పెద్ద సంఖ్యలో భక్తులు



తరలివచ్చారు. దుర్గామాతను దర్శించుకునేందుకు చాలామంది బయట వేచి ఉన్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం వర్షం ప్రారంభమైంది. వర్షం నుంచి తప్పించుకునేందుకు బయట ఉన్న భక్తులు ఒక్కసారిగా మండపం వైపు కదలడంతో రద్దీ తీవ్రంగా పెరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రజలు ముందుకు రావడంతో కొందరు అదుపుతప్పి కిందపడిపో యారు. దీంతో అక్కడ తొక్కిసలాటలాంటి పరిస్థితి ఏర్పడింది. భక్తుల మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి కొంతసేపు గందరగోళంగా మారింది. కిందపడిన వారిని పైకి లేపేందుకు ఇతరులు ప్రయత్నించినప్పటికీ, భారీ రద్దీ కారణంగా ఇబ్బందులు ఎదురైనట్లు సమాచారం. ఈ పరిణామంలో పలువురు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు, మరికొందరు తీవ్రంగా గాయపడినట్లు వార్తా నివేదికలు వెల్లడించాయి.



## ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

- హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు...
- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ

# న్యాయం కోసం నిలబడండి

న్యాయవిద్య పూర్తి చేసుకుని వృత్తిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులపై దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ అన్నారు. న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలని, వ్యక్తుల స్వేచ్ఛను కాపాడాలని సూచించారు. వృత్తిలో నిజాయతీగా ఉంటూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. శనివారం కర్ణాటక బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ 34వ స్నాతకోత్సవంలో సీజేఐ పాల్గొని మాట్లాడారు. న్యాయవిద్య అంటే చట్టాలను చదివి తెలుసుకోవడం మాత్రమే కాదని చెప్పారు. విభిన్న అభిప్రాయాలను అర్థం చేసుకోవడం, సమాజానికి సేవ చేయడం కూడా అందులో భాగమని వివరించారు. న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూనే, వారి నుంచి ఎన్నో ఆశిస్తున్నానని సూర్యకాంత్ అన్నారు. చట్టాలపై అవగాహన ఉండటంతో పాటు, న్యాయం కోసం నిలబడే ధైర్యం కూడా న్యాయవాదులకు ఉండాలని చెప్పారు. తమ సమస్యలను చెప్పుకోలేని వారి మాటలను కూడా ఓపికగా వినాలని సూచించారు. న్యాయవృత్తి అంత సులభమైనది కాదని సీజేఐ అన్నారు. చట్టాలు, గత తీర్పులపై పట్టు సాధించడంతో పాటు, సరైన విషయాల కోసం ధైర్యంగా పోరాడాలని చెప్పారు. ఇతరుల బాధలను అర్థం చేసుకునే గుణం కూడా ఉండాలని సూచించారు. వృత్తిలో సౌలభ్యం కోసం తమ సూత్రాలను పక్కన పెట్టకూడదని, సులభమైన మార్గాల కోసం తప్పు నిర్ణయాలు తీసుకోకూడదని విద్యార్థులకు సూచించారు. చదువుకున్న విద్యాసంస్థలో నేర్చుకున్న విలువలను జీవితాంతం గుర్తుంచుకోవాలని చెప్పారు. న్యాయవాద వృత్తి ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు తీసుకురావచ్చని సూర్యకాంత్ తెలిపారు. అన్యాయానికి గురైన వారికి న్యాయం చేయడం, వ్యక్తుల



స్వేచ్ఛను కాపాడటం, రాజ్యాంగాన్ని గౌరవించడం ద్వారా ఎంతో సంతృప్తి పొందవచ్చని అన్నారు. విద్యార్థులు న్యాయవాదులుగా తమ బాధ్యతలను నిర్వర్తించడానికే పరిమితం కాకూడదని సీజేఐ సూచించారు. దేశానికి, సమాజానికి కూడా తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. న్యాయవిద్య పూర్తి చేసుకుని బయటకు వెళుతున్న విద్యార్థులు కేవలం చట్టపరమైన విషయాల్లోనే కాకుండా, ప్రజల్లో ఆశలు నింపే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. "న్యాయవాద వృత్తి పిరికివారి కోసం కాదు. చట్టాలు, న్యాయస్థానలు గతంలో ఇచ్చిన తీర్పులపై పట్టు ఉండడం మాత్రమే సరిపోదు. న్యాయమైన దానిని సమర్థించే ధైర్యం, నిజాయితీ ఉండాలి. న్యాయవాదులకు మేధస్సు ఉంటే సరిపోదు. నిష్పాక్షికత కూడా అవసరం. ఇతరుల వాదనలు వినాలి. ఎదుటి వ్యక్తి గౌరవాన్ని కించపరచకుండానే వారితో విభేదించగలగాలి. నైతిక బాధ్యత కలిగి ఉండాలి. అంతేకాదు ఎంతటి ఒత్తిడినైనా తట్టుకొని స్థిరంగా నిలబడగలగాలి. వృత్తి జీవితంలో ఎక్కడా రాజీపడకూడదు. విలువలకు కట్టుబడి ఉండాలి. నిజాయితీగా ఉంటేనే ఈ వృత్తిలో కీర్తి సుస్థిరంగా ఉంటుంది. రాజీపడాలనే ఆలోచనలు, ప్రలోభాలు, స్వప్రయోజనాలను విడిచిపెట్టాలి. ఒకవేళ అలాంటి సందర్భాలు ఎదురైతే లా కాలేజీల్లో నేర్పిన జ్ఞానాన్నే మీ దిక్సూచిగా చేసుకొని, మీరు ఇక్కడ నేర్చుకున్న విలువలకు కట్టుబడి ఉంటాలి. మీరు ఈ విద్యాలయం నుంచి బయటకు వెళ్తున్నప్పుడు, కేవలం ఒక వృత్తిలోకి వెళ్లడం లేదు. స్వయంప్రతిపత్తికి సంరక్షకులుగా, ప్రజల సేవకులుగా వెళుతున్నారు. చట్టం మీ సహనాన్ని, నైతికతను పరీక్షిస్తుంది. కానీ తప్పులను సరిదిద్దడం, స్వేచ్ఛను పరిరక్షించడం, రాజ్యాంగాన్ని నిలబెట్టడం మొదలైనవి మీకు సంతృప్తిని అందిస్తాయి."

**ఆ విద్యార్థినికి నివాళులు**

ఈ స్నాతకోత్సవంలో దివంగత ఊర్వశి కృష్ణత్రాకు సీజేఐ సూర్యకాంత్ నివాళులు అర్పించారు. ఆమె తన ఎల్ఎల్బీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ పొందడానికి ముందే మరణించారు. "ఆమె ఈ రోజు ఇక్కడ ఉండి ఉంటే, ఈ డిగ్రీని అందుకుంటూ, తను సాధించిన డిగ్రీ గురించి తన సహచరులతో పంచుకునేది" అంటూ ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సీజేఐ తన సంతాపం తెలియజేశారు. గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది పాత్రను ఈ సందర్భంగా సీజేఐ గుర్తుచేశారు. విద్యార్థుల విజయాలు వారి కుటుంబాల త్యాగాలు, మద్దతు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "మీరు ఈ ప్రపంచంలోకి అడుగుపెడు తున్నప్పుడు, దేశం మిమ్మల్ని కేవలం న్యాయవాదులుగానే కాకుండా, ఆశాకిరణాలుగా చూస్తుంది. అందువల్ల మీ వృత్తి జీవితంగా ఉజ్వలంగా, మీ ప్రయత్నాలు ప్రభావవంతంగా, మీ సేవలు శాశ్వతంగా నిలవాలని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

# నిలకడగా అడ్వాణీ ఆరోగ్యం

## హెల్త్ బులిటెన్ విడుదల చేసిన ఆసుపత్రి

ఛాతీ ఇన్‌ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన బీజేపీ అగ్రనేత, మాజీ ఉపప్రధానమంత్రి ఎల్?కే అద్వాణీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని దిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నామని తెలిపాయి. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురైన అద్వాణీని ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆయన న్యూరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారని ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది.

98 ఏళ్ల వయసున్న అద్వాణీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ ఏడాది మేలో కూడా వయో సంబంధిత సమస్యలతో ఆయన ఇదే ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో కొన్ని రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా అద్వాణీ నివాసానికి వెళ్లి ఆశీర్వాదాలు తీసుకున్నారు. మోదీతో అప్యాయంగా మాట్లాడిన అద్వాణీ కొద్ది రోజుల వ్యవధిలోనే మళ్లీ ఆసుపత్రిలో చేరారు. అయితే, అద్వాణీ హెల్త్? కండిషన్? గురించి తెలుసుకున్న పలువురు రాజకీయ నేతలు, ఆయన అభిమానులు అద్వాణీ త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నారు.

**బీజేపీ వ్యవస్థాపక నేతల్లో ఒకరు**

ఎల్కే అద్వాణీ పూర్తి పేరు లాల్‌కృష్ణ అద్వాణీ. దేశ



రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు కీలక పాత్ర పోషించారు. అంతేకాదు, కేంద్రంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చరిత్రలోనే అత్యంత ప్రముఖమైన అగ్ర నాయకుల్లో ఒకరిగా నిలిచారు. ప్రారంభంలో ఒక చిన్న రాజకీయ శక్తిగా ఉన్న బీజేపీని, దేశంలోనే అధికార పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర కీలకం.

1927 నవంబర్ 8న ఉమ్మడి భారతదేశంలోని కరాచీ (ప్రస్తుతం పాకిస్థాన్?లో ఉంది) నగరంలో జన్మించిన అద్వాణీ, చిన్న వయసులోనే దేశ విభజన తర్వాత భారతదేశానికి వలస వచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ా) ద్వారా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి నిబద్ధత గల నాయకుడిగా ఎదిగారు. దేశవ్యాప్తంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేయడంలో అద్వాణీ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 1990లో ఆయన చేపట్టిన దేశవ్యాప్త రామ రథయాత్ర భారత రాజకీయాల్లోనే ఒక చరిత్రాత్మక మలుపుగా నిలిచింది. అంతేకాదు, బీజేపీ రాజకీయ ప్రాబల్యాన్ని విస్తరించడంలో సహాయపడింది. అలా బీజేపీ చరిత్రలోనే అత్యంత ప్రముఖ నాయకుల్లో ఒకరిగా నిలిచారు.

**ఉపప్రధానిగా భాద్యతలు చేపట్టి**

అలాగే, పరిపాలనా రంగంలోనూ అద్వాణీ తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. 2002 నుంచి 2004 వరకు అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో భారతదేశ ఉప ప్రధానమంత్రిగా అద్వాణీ సేవలు అందించారు. తన రాజకీయ జీవితంలో ఆయన కేంద్ర హోం వ్యవహారాలతో సహా పలు కీలక బాధ్యతలు చేపట్టి, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**భారత రత్న, పద్మ విభూషణ్ పురస్కారాలు**

భారత ప్రజా జీవితానికి, దేశ ప్రగతికి అద్వాణీ చేసిన అసాధారణ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం, దేశ అత్యున్నత పురస్కారాలతో ఆయన్ను సత్కరించింది. 2024వ సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారత రత్న'ను ప్రదానం చేసింది. అంతకుముందు, 2015లో ఆయనకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మ విభూషణ్' వరించింది. ప్రస్తుతం ఆయన బీజేపీలో ఒక సీనియర్? నాయకుడిగా, పార్టీ రాజకీయ చరిత్రలో కీలక వ్యక్తిగా కొనసాగుతున్నారు.

# సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగం (సీఆర్పీఎఫ్) జవాన్ల పదోన్నతుల్లో నెలకొన్న తీవ్ర జాప్యాన్ని నివారించేందుకు ఒక కీలక ప్రతిపాదనను సిద్ధం చేసింది. సుమారు మూడు దశాబ్దాల క్రితం రద్దు చేసిన 'లాన్స్ నాయక్', 'నాయక్' ర్యాంకులను తిరిగి ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, కానిస్టేబుల్ స్థాయి నుంచి పదోన్నతుల కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న లక్షలాది మంది సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. ఈ ప్రతిపాదనపై సిబ్బంది అభిప్రాయాలను సేకరించేందుకు సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యాలయం తక్షణ చర్యలు చేపట్టింది. కేవలం రెండు రోజుల్లో వ్యవధిలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని యూనిట్లలో 'సైనిక్ సమ్మేళన్'లు నిర్వహించి, జవాన్ల ఫీడ్‌బ్యాక్ సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. దాదాపు 3.25 లక్షల మంది సిబ్బంది కలిగిన సీఆర్పీఎఫ్‌లో ఈ ప్రతిపాదనపై ప్రస్తుతం విస్తృతస్థాయిలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సీఆర్పీఎఫ్‌లో ఒక కానిస్టేబుల్ తన మొదటి పదోన్నతిని (హెడ్ కానిస్టేబుల్‌గా) అందుకోవడానికి సగటున 22 నుంచి 25 ఏళ్ల సమయం పడుతోంది. ఈ సుదీర్ఘ నిరీక్షణ సిబ్బందిలో నైరాశ్యం నింపుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల మధ్య లాన్స్ నాయక్, నాయక్ అనే రెండు అదనపు ర్యాంకులను సృష్టించడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 1997లో ఈ ర్యాంకులను రద్దు చేసి, వాటిని కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో విలీనం చేశారు. అయితే, భారత సైన్యంలో ఈ ర్యాంకులు ఇప్పటికీ కొనసాగుతుండటం గమనార్హం. ఈ ఏడాది చివరి నాటికి



సైన్యంలో నాలుగేళ్ల సేవలు పూర్తిచేసుకుని మొదటి బ్యాచ్ అగ్నివీరులు పదవీ విరమణ చేయనున్నారు. వీరు కేంద్ర సాయుధ బలగాల్లో చేరేందుకు అర్హత కలిగి ఉంటారు. ఈ తరుణంలో సీఆర్పీఎఫ్‌లో పదోన్నతులు వేగంగా లభిస్తాయనే భరోసా కల్పించడం ద్వారా, నైపుణ్యం గల అగ్నివీరులను పెద్ద సంఖ్యలో ఆకర్షించవచ్చని బలగం భావిస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనపై మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణీత కాల పరిమితిలో పదోన్నతులు కల్పిస్తేనే ఈ సంస్కరణలకు నిజమైన ఫలితం ఉంటుందని పారామిలిటరీ మాజీ సిబ్బంది సంఘం నేత ఒకరు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో, కొత్త ర్యాంకుల వల్ల బెటాలియన్ క్రమశిక్షణకు, ఆపరేషనల్ విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని ఓ సీనియర్ కమాండెంట్ పేర్కొన్నారు. మొత్తానికి, సిబ్బంది నైతిక స్థైర్యాన్ని పెంపొందించడంతో పాటు, అగ్నివీరుల చేరికకు మార్గం సుగమం చేసే లక్ష్యంతో సీఆర్పీఎఫ్ ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తోంది.

## యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం..



రానున్న ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ప్రస్తుత ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి నేతృత్వంలోనే పార్టీ ఎన్నికల బరిలోకి దిగాలని నిశ్చయించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నిర్ణయం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వానికి, ఢిల్లీలోని కేంద్ర నాయకత్వానికి మధ్య సమన్వయ లోపం, విభేదాలు ఉన్నాయని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ గత కొంతకాలంగా విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో, యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్లాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం ద్వారా, పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, ప్రస్తుత నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని బలమైన సంకేతాలను పంపినట్లయింది. 2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 403 స్థానాలకు గాను 300కు పైగా సీట్లు సాధించి బీజేపీ ప్రభంజనం సృష్టించగా, యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత 2022 ఎన్నికల్లోనూ 255 స్థానాలతో బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఇటీవలి 2024 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో బీజేపీ ప్రదర్శన కొంత నిరాశపరిచింది. 2019లో 62 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న పార్టీ, ఈసారి కేవలం 33 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల అనంతరం రాష్ట్ర నాయకత్వం మార్పుపై చర్చలు జరిగినప్పటికీ, అధిష్ఠానం మాత్రం యోగి వైపే మొగ్గు చూపడం గమనార్హం. మరోవైపు, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామికి పార్టీ అధిష్ఠానం నుంచి పూర్తిస్థాయి మద్దతు లభించింది. 2021 నుంచి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఆయన, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో 47 స్థానాలతో పార్టీని విజయతీరాలకు చేర్చారు. వీటికి తోడు, 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాష్ట్రంలోని మొత్తం ఐదు స్థానాలను బీజేపీ వరుసగా మూడోసారి క్లీన్‌స్వీప్ చేసింది. ఈ వరుస విజయాలు ధామి నాయకత్వాన్ని పార్టీలో మరింత సుస్థిరం చేశాయి. తాజా నిర్ణయాలతో రెండు కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నాటికి నాయకత్వంపై నెలకొన్న సందిగ్ధతకు బీజేపీ అధిష్ఠానం తెరదించింది. ముందుగానే నాయకత్వ ముఖచిత్రాలను ప్రకటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో స్పష్టతనిస్తూ, ఎన్నికల ప్రచారంలోకి దూసుకెళ్లేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

## ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ ఫ్రాడ్ సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో మనీలాండరింగ్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని గుర్తించినట్లు ఈడీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13న నిర్వహించిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ామీూా) కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది. "ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్", "వీ+వీ91" అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్సమ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. రాంధాని సంస్థ "ఐపైసా" (ఋఖఊఞ) అనే ప్రత్యేక పేమెంట్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించి, దాని ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆపరేటర్ల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా లావాదేవీలు నడిపినట్లు ఈడీ గుర్తించింది. ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా సహకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బును మూడు మార్గాల్లో దేశం దాటించినట్లు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా, ఏపీఎంసీ యూనిట్ల పేరుతో తెరిచిన మ్యూల్ ఖాతాల నుంచి నగదు విత్‌డ్రా చేయడం ద్వారా, చివరిగా క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చి విదేశాలకు తరలించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.

## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత:
## 20 మంది పోలీసుల కిడ్నాప్



పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బలోచ్ వేర్పాటువాదులుగా అనుమానిస్తున్న కొందరు సాయుధులు, శిక్షణలో ఉన్న 20 మంది పోలీసు సిబ్బందిని అపహరించారు. శుక్రవారం సాయంత్రం మస్తుంగ్ జిల్లాలోని గోర్గినా ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కలాత్ రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ నుంచి సెలవుపై తమ స్వగ్రామాలకు వెళుతున్న పోలీస్ రిక్రూట్‌లు ప్రయాణిస్తున్న వ్యాన్‌ను సాయుధులు అడ్డగించి, వారిని కిడ్నాప్ చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పాకిస్థాన్ భద్రతా బలగాలు, అపహరణకు గురైన పోలీసుల ఆచూకీ కోసం భారీ గాలింపు చర్యలు చేపట్టాయి. మస్తుంగ్ జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశాయి. ఇదే క్రమంలో, టర్బత్ సమీపంలో కొన్ని సరుకు రవాణా ట్రక్కులకు కూడా బలోచ్ వేర్పాటువాదులు నిప్పుపెట్టినట్లు సమాచారం. ఈ ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోంది.

**తెరపైకి కస్టడీ మరణాల ఆరోపణలు**

ఈ దాడుల నేపథ్యంలో, బలూచిస్థాన్‌లో సుదీర్ఘ కాలంగా పాక్ భద్రతా దళాలపై వస్తున్న బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాల ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ఇటీవలే, పర్వేజ్ అనే పాఠశాల ఉపాధ్యాయుడి మృతదేహం పాస్నిలో లభ్యమైంది. అంతకు ఒకరోజు ముందు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే పాక్ భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకున్నాయని 'ది బలూచిస్థాన్ పోస్ట్' కథనం ప్రచురించింది. పర్వేజ్ అరెస్టు, మరణంపై పాక్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ఏడాది ఇలాంటి ఘటనలు పెరిగాయని మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆగస్టులో, పంజ్‌గూర్‌కు చెందిన హాతిమ్ బలోచ్ అనే మరో ఉపాధ్యాయుడిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించగా, కొన్ని వారాల తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది. అదేవిధంగా, గత ఏడాది అక్టోబర్‌లో పాక్ బలగాలు అదుపులోకి తీసుకున్న అయాజ్ బలోచ్ అనే ఉపాధ్యాయుడి మృతదేహం ఈ ఏడాది జనవరిలో లభించింది.

**నివేదికలో సంచలన విషయాలు**

'బలోచ్ యక్‌జెహతీ కమిటీ (బీవైసీ)' విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2026 జనవరి నుంచి జూన్ వరకు బలూచిస్థాన్‌లో 507 బలవంతపు అదృశ్యాలు నమోదయ్యాయి. వీరిలో 135 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు ఉండటం గమనార్హం. వీరిలో 32 మంది కస్టడీలోనే మరణించారని ఆ సంస్థ ఆరోపించింది. తాజాగా కిడ్నాప్ ఘటన జరిగిన మస్తుంగ్ జిల్లాలోనే అక్టోబర్ 9న ఓ ఇంటిపై డ్రోన్ దాడి జరగగా ఇద్దరు పౌరులు గాయపడ్డారు. జనవాసాలపై పాక్ సైన్యం డ్రోన్లు, ఫైటర్ జెట్లతో దాడులు చేస్తూ పౌరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తోందని బీవైసీ ఆరోపించింది. ఒకవైపు వేర్పాటువాదుల దాడులు, మరోవైపు భద్రతా దళాలపై వస్తున్న తీవ్ర ఆరోపణలతో బలూచిస్థాన్‌లో సామాన్య పౌరుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

# ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

లోటు నమోదవుతుండగా, వెచ్చని శీతాకాలంతో రబీ పంటలపై తీవ్ర ఒత్తిడి పడే అవకాశం ఉందని తెలిపింది. నేలలో తేమ తగ్గడం, భూగర్భ జలాలు పడిపోవడం, రిజర్వాయర్లలో నీరు అడుగంటిపోవడం కారణంగా రాబోయే రబీ పంటలతో పాటు ఆ తర్వాత వచ్చే వేసవి పంటలకు కూడా ముప్పు వాటిల్లుతుందని పేర్కొంది. అయితే ఇప్పటికే వరి, చెరకు, పత్తి వంటి పంటల సాగులో గణనీయంగా లోటు కనిపిస్తోంది.



**అత్యంత వేడి నెలగా ఆగస్టు 2026**

'భారత్‌పై ఎల్‌నినో ముప్పేట ముప్పు' పేరిట క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ అధ్యయన నివేదికను శుక్రవారం విడుదల చేసింది. ఇందులో ఎల్‌నినోకు తోడుగా వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ కలిసి ఉష్ణోగ్రతలను గణనీయంగా పెంచడంతోపాటు నీటి సంక్షోభం మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. 2024లో నమోదైన రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలను 2026–27 ఏడాది తిరిగి రాస్తుందని తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ఎల్?నినో గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని, దీని ప్రభావం 2027లోనూ కొనసాగుతుందని నివేదిక వెల్లడించింది. అంతేకాకుండా 1901 తర్వాత 2026 ఆగస్టు అత్యంత వేడి నెలగా నిలిచిందని పేర్కొంది.

**దేశంలో 44 శాతం జిల్లాలో అత్యంత లోటు వర్షాలు**

నైరుతి రుతుపవనాలు గత పదేళ్లలో ఎన్నడూ లేనంత బలహీనంగా ఉన్నాయి. దీంతో 13 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఇక దేశవ్యాప్తంగా 44 శాతం జిల్లాల్లో అత్యంత లోటు ఏర్పడింది. వర్షాభావంతోపాటు సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం వల్ల వడగాల్పుల తీవ్రత పెరుగుతోంది. ఈ అధిక ఉష్ణోగ్రతలు మానవుల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్రలో కరవు పరిస్థితులు తలెత్తాయి.

ఎల్‌నినోతో వరి, గోధుమ, పత్తి, చెరకు వంటి పంటలపైనే కాకుండా జలవిద్యుత్ ఉత్పత్తికి కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ 2026–27 సంవత్సరానికి ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని 373.93 మిలియన్ టన్నులుగా నిర్ణయించింది. ఇది ముందు సంవత్సరంతో పోలిస్తే 2.63 మిలియన్ టన్నులు తక్కువ.

**1901 తర్వాత అత్యంత తీవ్రంగా**

ఎల్‌నినోతో దేశంలో వర్షపాతంపై ప్రధానంగా ఆధారపడే దక్షిణ ద్వీపకల్పం, తూర్పు–ఈశాన్య ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. తూర్పు–ఈశాన్య ప్రాంతాల్లో 1901 తర్వాత అత్యంత కనిష్ఠ వర్షపాతం నమోదైంది. గత పదేళ్లలో తొమ్మిదేళ్లు ఈ ప్రాంతాల్లో ప్రతికూల వర్షపాత పరిస్థితులే ఉంటున్నాయి. ఇక దక్షిణ ద్వీపకల్పంలో సాధారణ వర్షపాతం 716 మిల్లీమీటర్లు కాగా 542 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. ఇది 1901 తర్వాత నమోదైన నాలుగో అత్యల్ప వర్షపాతం. ఈ ప్రాంతంలో 1918లో 435.8 మిల్లీమీటర్ల అత్యంత తక్కువ వర్షాపాతం నమోదైంది. ప్రస్తుతం తెలంగాణలో 18 శాతం, కర్ణాటకలో 30 శాతం, కేరళలో 28 శాతం, ఏపీలో 25 శాతం, తమిళనాడులో 20 శాతంగా వర్షపాత లోటు ఉంది. రాయలసీమ ప్రాంతంలో ఈ లోటు 40 శాతంకాగా కర్ణాటకలోని రామనగర జిల్లాలో ఏకంగా 91 శాతం లోటు నెలకొంది.

**ఈ మూడు పంటలపై అధిక ప్రభావం**

ఎల్‌నినో ప్రభావం ముఖ్యంగా మూడు పంటలపై తీవ్రంగా చూపుతోంది. తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో అక్టోబర్ 5 నాటికి అందిన గణాంకాల ప్రకారం వరి, చెరకు, పత్తి సాగు విస్తీర్ణం తగ్గింది. 2025–26 కంటే పప్పుధాన్యాలు, నూనెగింజల సాగు పెరిగింది. దీంతో తక్కువ వర్షపాతాన్ని తట్టుకోగల ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపారని తెలుస్తోంది. ముఖ్యంగా వరి సాగు విస్తీర్ణంలో భారీ తగ్గుదల నమోదైంది. తెలంగాణలో 4.26 లక్షల హెక్టార్లు తగ్గింది.

## ఎల్ నినో దెబ్బ.. అందని ద్రాక్షగా మారిన సీతాఫలం..

# మార్కెట్‌లో కనిపించని జాడ

శీతాకాలం ప్రారంభమైందంటే చాలు పల్లె గుట్టల్లో, రోడ్ల వెంట, మార్కెట్లలో సీతాఫలాలు కళకళలాడేవి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సీతాఫలం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిపోయింది. చలికాలం మొదలై దాదాపు నెల కావస్తున్నా ఇంకా మార్కెట్లో సీతాఫలాల జాడ మాత్రం కనిపించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం కాపు తగ్గిపోవడం. అవును, ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు లేక, అధిక ఉష్ణోగ్రతల కారణంగా చెట్లకు పట్టిన పూత పిందె దశకు కూడా రాకముందే వాడిపోతోంది.

దీనివల్ల దిగుబడి చాలా వరకు తగ్గిపోయింది. దానికి తోడు చాలా ప్రాంతాల్లో అభివృద్ధి పేరుతో సహజంగా పెరిగే చెట్లను నరికివేయడంతో సీతాఫలాల దిగుబడి మరింత పడిపోయింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సీతాఫలాల సాగు కొనసాగుతోంది. అయితే అక్కడి నుంచి మార్కెట్‌కు వచ్చే పండ్లకు కూడా డిమాండ్ భారీగా పెరిగిపోయింది. సరఫరా తగ్గి డిమాండ్ పెరగడంతో ప్రస్తుతం మార్కెట్లో సీతాఫలాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. హైదరాబాద్‌లో ఒక్కో పండు నాణ్యతను బట్టి రూ.30 నుంచి రూ.50 వరకు పలుకుతోంది.



దీంతో సామాన్యులు వీటిని కొనేందుకు ధైర్యం చేయలేకపోతున్నారు.

**పూత దశలోనే దెబ్బ**

సాధారణంగా వర్షాకాలంలో కురిసే వర్షాల వల్ల భూమిలో తేమ పెరిగి, శీతాకాలం నాటి పరిస్థితులకు అనుగుణంగా సీతాఫలాల దిగుబడి ఉంటుంది. ఇవి ఎక్కువగా కాయాలంటే వర్షంతో పాటు నేలలో తేమ కూడా చాలా అవసరం. కానీ గడిచిన వర్షాకాల సీజన్‌లో వర్షాలు లేకపోవడంతో పాటు ఉష్ణోగ్రతలు కూడా భారీగా పెరగడంతో చెట్టుకు పూసిన పూత పిందె దశకు చేరకుండానే నేలరాలిపోతోంది. కొన్ని చెట్లు ఈ దశను దాటి కాయ వరకు వచ్చినా, ఆ తర్వాత ఎండిపోయి రాలిపోతున్నాయి. దీనివల్ల సాధారణంగా చెట్టుకు 50–60 వరకు కనిపించాల్సిన కాయలు ఇప్పుడు పూర్తిగా తగ్గిపోయాయి.

**ఇది కూడా ప్రధాన కారణం..**

సీతాఫలాల లభ్యత తగ్గడానికి కేవలం వాతావరణ పరిస్థితులు మాత్రమే కారణం కాదు. సీతాఫలం చెట్లు ఎక్కువగా పెరిగే ప్రాంతాలను అభివృద్ధి పేరుతో చదును చేసి వెంచర్లు వేయడం, కళాశాలలు, భవనాలు నిర్మించడం కూడా వాటి ఉత్పత్తికి ఆటంకంగా మారింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సీతాఫలాల లభ్యత మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# విద్యుత్ డిమాండ్‌పై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ప్రభావం కనిపిస్తున్న వేళ నీరు, విద్యుత్ వంటి కీలక వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానోత్సవానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా యువ కళాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే అంశాలపై లఘుచిత్రాలు, పాటలు, ఇతర సృజనాత్మక కార్యక్ర మాల ద్వారా చైతన్యం తీసుకురావాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో అక్టోబర్ నెలలోనే విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సాధా రణంగా వాతావరణ పరిస్థితులను బట్టి విద్యుత్ వినియో గంలో మార్పులు చోటుచేసుకుంటాయని, అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను వినియోగించుకోవడం తోపాటు అనవసర వాడకాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఇంటి నుంచి కార్యాలయం వరకు విద్యుత్ వృథాను అరికట్టేలా ప్రజలు అలవాట్లు మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయడం, విద్యుత్ ఆదా చేసే పరికరాలను వినియోగించడం వంటి చిన్నచిన్న చర్యలు కూడా సమిష్టిగా పెద్ద ప్రయోజనాన్ని అందిస్తాయని వివరించారు. నీటి విషయంలోనూ వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న వనరులను భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించుకోవాలని సూచించారు.

**ప్రజల్లోకి బలమైన సందేశం తీసుకెళ్లాలి**

సినిమాలు, లఘుచిత్రాలు, పాటలు ప్రజలపై ప్రభావం చూపే శక్తివంతమైన మాధ్యమాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రూపొందించే సృజనాత్మక కంటెంట్ ద్వారా సామాజిక అంశాలను సులభంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చన్నారు. నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను కథాంశాలుగా తీసుకుని ప్రజలకు అర్థమయ్యే రీతిలో రూపొందించాలని యువ ఫిల్మ్ మేకర్స్‌కు సూచించారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, యువ కథానాయకులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రముఖులు ఇచ్చే సందేశాలకు విస్తృత ప్రచారం లభించే అవకాశం ఉన్నందున, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై వారు తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు.

**ప్రతిభావంతులకు ప్రోత్సాహం**

ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఔత్సాహిక దర్శకులు, కళాకారులను ఈ సందర్భంగా సత్కరించారు. లఘుచిత్రాలతోపాటు ప్రభుత్వ పథకాలపై రూపొందించిన పాటల విభాగాల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విజేతలకు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలను అందజేశారు. యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారికి తగిన గుర్తింపు కల్పించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన యువ దర్శకులను కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభినందించారు. కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్న యువతకు సరైన వేదికలు లభిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సామాజిక అంశాలను వినూత్నంగా తెరకెక్కించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడవచ్చని పేర్కొన్నారు.

**యువతకు అండగా నిలుస్తాం: దిల్ రాజు**

ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ.. ప్రతిభ ఉన్న యువతను ఎవరూ ఆపలేరని అన్నారు. తమ ఆలోచనలను సృజనాత్మకంగా ఆవిష్కరించేందుకు యువ కళాకారులు నిరంతరం ప్రయత్నించాలని సూచించారు. కొత్తవారికి అవకాశాలు కల్పించడం, వారి ప్రతిభను గుర్తించడం సినీ రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇటువంటి పోటీలు యువ దర్శకుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతోపాటు, భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలు రూపొందించేందుకు ప్రేరణనిస్తాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు స్పందించిన యువ కథానాయకుడు విజయ్ దేవరకొండను భట్టి విక్రమార్క ఈ సందర్భంగా అభినందించారు. సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు.

**సందడిగా అవార్డుల వేడుక**

శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమం కళాకారులు, సినీ ప్రముఖుల సమక్షంలో ఉత్సాహంగా సాగింది. 'క్రేజీ కల్యాణం' చిత్ర బృందం హాజరై వేడుకలో సందడి చేసింది. యువ ఫిల్మ్ మేకర్స్ తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలిచింది. నీరు, విద్యుత్ పొదుపు వంటి ప్రజా ప్రయోజన అంశాలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న సందేశంతో కార్యక్రమం ముగిసింది. యువ కళాకారులు తమ సృజనాత్మకతను కేవలం వినోదానికే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించేందుకు కూడా వినియోగించాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

## బ్యారేజీల మరమ్మతుపై తర్జనభర్జన!

-మొదటిపేజీ తరువాయి

ఆలోచిస్తోంది. నిర్మాణం చేసిన సంస్థలకే ఇవ్వడం వల్ల అన్నింటిపై అవగాహన ఉంటుందనే అభిప్రాయాన్ని కొందరు ఇంజినీర్లు వ్యక్తం చేస్తున్నారు.

**మరమ్మతుల ఖర్చులన్నీ భరించేది ఎవరు?**

మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగిన ఘటనపై విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్, నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీపై క్రిమినల్ చర్యకు సిఫార్సు చేయడంతోపాటు పునరుద్ధరణకు అయ్యే ఖర్చును కూడా సంస్థే భరించాలని నివేదికలో పేర్కొంది. బ్యారేజీ మరమ్మతు ఖర్చుని నిర్మాణ సంస్థే భరించాలని, లేదంటే ప్రభుత్వం వ్యయం చేసి నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్? కూడా సిఫార్సు చేసింది. ఈ సంస్థకు పని పూర్తయినట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని ప్రభుత్వం రద్దు చేయడంతోపాటు విచారణకు ఆదేశించింది.ఏడో బ్లాక్? దెబ్బతిన్నప్పుడు పునరుద్ధరణ బాధ్యత తమదే అని పేర్కొన్న ఎల్? అండ్? టీ, తర్వాత నిర్మాణం పూర్తయి వినియోగం కూడా జరిగిందని, ఈ బాధ్యత తమది కాదని పేర్కొంది. పెండింగ్?లో ఉన్న రూ.470 కోట్ల తుది బిల్లును చెల్లించాలని కూడా కోరింది. నిర్వహణ సమయంలోనే ప్రాజెక్టుకు మరమ్మతుల గురించి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదని, అప్పుడు పట్టించుకొని ఉంటే బ్యారేజీకి ఇంత తీవ్ర నష్టం జరిగేది కాదని ఇంజినీర్లు చెబుతున్నారు. డిఫెక్ట్? లయబిలిటీ పీరియడ్?లోనే ఉన్నందున గత ఒప్పందంలో తెలిపిన పనులకు మరమ్మతుల బాధ్యత ఈ సంస్థదేనని, అదనంగా పనులు చేయాల్సి వస్తే ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని ఇంజినీరింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి.

**తుది నిర్ణయం మంత్రివర్గంపై ఆధారపడి ఉంది**

అన్నారం బ్యారేజీలో నిర్మాణ సంస్థ అప్కాన్స్‌కు డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ పూర్తయింది. ఈ సంస్థకు తుది బిల్లు రూ.170 కోట్లు పెండింగ్‌లో ఉంది. ఈ మొత్తం చెల్లించాలంటూ సంస్థ నోటీసు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వంపై కోర్టుకు వెళ్లింది. సుందిళ్ల బ్యారేజీలో మాత్రం డిఫెక్ట్? లయబిలిటీ పీరియడ్? ఇంకా ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. దీనివల్ల బ్యారేజీ నిర్మాణం చేసిన నవయుగకే అదనపు పనులు అప్పగించాల్సి ఉంటుందని నీటిపారుదల శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ తుది నిర్ణయం మంత్రివర్గంపై ఆధారపడి ఉంటుందని, పలు ప్రత్యామ్నాయాలతో ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని నీటిపారుదల శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు.

## హనుమకొండలో ఐటీ టవర్స్



-మొదటిపేజీ తరువాయి

ఓరుగల్లు ప్రజలకు శుభవార్త తెలిపారు. త్వరలో హనుమకొండలో ఐటి టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు. హనుమకొండ హాఫ్ మారథాన్ రన్‌తో సందడిగా మారింది. హయగ్రీవచారి మైదానం నుండి 5 కి,మీ, 10 కి.మీ, 21 కి.మీ మారథాన్ రన్ నిర్వహించారు. వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన తనయుడు విశాల్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మారథాన్ లో వేలాదిమంది యువత, విద్యావంతులు, ఉద్యోగులు, వైద్యులు, క్రీడాకారులు, వికలాంగులు కూడా పాల్గొన్నారు. హయగ్రీవచారి మైదానం లో మారథాన్ రన్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతకు చక్కటి సందేశం ఇచ్చిన మంత్రి.. ఓరుగల్లు ప్రజలకు తీపి కబురు చెప్పారు. త్వరలో హనుమకొండలో ఐటి టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు

అనంతరం హనుమకొండలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్థానిక టీ దుకాణం వద్ద ఆగి టీ తాగుతూ సందడి చేశారు. నిత్యం ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలతో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు ఇలా రోడ్డుపక్కన సాధారణ టీ స్టాల్ వద్ద కనిపించడంతో ఆ దృశ్యం ఆసక్తిని రేకెత్తించింది. హాఫ్ మారథాన్ ఉత్సాహం మధ్య టీ కప్పుతో కాసేపు సరదాగా గడిపిన నేతల దృశ్యం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది

## భవన నిర్మాణ పనులకు తాగునీరు వాడొద్దు

## మున్సిపల్ కమిషనర్ల కీలక నిర్ణయం



హైదరాబాద్ నగరంలో తాగునీటి కొరతను నివారించడానికి మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ముందస్తు చర్యలు చేపట్టాయి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిని పర్యవేక్షిస్తున్న కమిషనర్ జి. సృజన, కఠినమైన నిబంధనలను అమలు చేయడానికి శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేశారు. నీటి పొదుపు చర్యలను తప్పనిసరిగా పాటించాలని నిర్మాణ సంస్థలకు నోటీసులు జారీ చేయాలని, అలాగే ప్రైవేట్ మురుగునీటి శుద్ధి కర్మాగారాల (ఎస్‌టీపీల) కార్యాచరణ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి తనిఖీలు నిర్వహించాలని ఆమె పట్టణ ప్రణాళిక విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి కూడా నీటి సంరక్షణ చర్యలను ప్రారంభించారు. గేటెడ్ కమ్యూనిటీలలో 339 మురుగునీటి శుద్ధి కర్మాగారాలను గుర్తించాం. పట్టణ ప్రణాళిక అధికారులు వాటన్నింటినీ తనిఖీ చేసి, వాటి కార్యాచరణ స్థితిని అంచనా వేస్తారు. అవి పనిచేయకపోతే జరిమానాలు విధిస్తాం. ఈ గేటెడ్ కమ్యూనిటీలలోని పార్కులు, పచ్చదనం నిర్వహణకు ఏ నీటిని ఉపయోగిస్తున్నారనే వివారాలు నమోదు చేస్తాం

**మున్సిపల్ కార్పొరేషన్ల నిర్ణయాలు ఇవే**

తాగునీటిని వాహనాలు కడగడానికి, ఇంటి ఆవరణ శుభ్రం చేయడానికి లేదా రోడ్లపై నీళ్లు చల్లడానికి ఉపయోగించే వారిపై జరిమానాలు విధించాలని నిర్ణయించారు. బహుళ అంతస్తుల నిర్మాణ ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మున్సిపల్ నీరు లేదా బోరు నీళ్ల వినియోగాన్ని నిలిపివేయాలి. పార్కులు, రోడ్డు మధ్య భాగాలు ఫుట్‌పాత్‌ల వెంబడి ఉన్న చెట్లకు పునర్వినియోగించిన నీటిని మాత్రమే ఉపయోగించేలా చూడాలని కమిషనర్లు పార్కుల విభాగాన్ని ఆదేశించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, గేటెడ్ కమ్యూనిటీలు తమ నిర్మాణ పనులకు, పచ్చదనం నిర్వహణకు మురుగునీటి శుద్ధి కర్మాగారాల(ఎస్టీపీపీ)ల నీటిని తీసుకోవలసి ఉంటుంది. ఈ నిబంధన మున్సిపల్ కార్పొరేషన్లు ఆధ్వర్యంలోని అన్ని సంస్థలకు కూడా వర్తిస్తుంది. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో దశలవారీగా ఇంకుడు గుంతలు తవ్వాలి.

# సంపాదకీయం

## మోదీ ట్రాప్‌లో కాంగ్రెస్ !

యుద్ధరంగానికి వెళ్లేటప్పుడు శత్రువు ఎవరో, అతడి వ్యూహం ఏంటో తెలియనంత వరకు ఏ సైన్యమూ విజయ తీరాలకు చేరలేదు."ఇది రాజకీయాలకూ వంద శాతం వర్తిస్తుంది. భారత రాజకీయ చరిత్రలో శతాబ్దానికి పైగా మూలాలున్న గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్, ప్రస్తుతం తన రాజకీయ దిశనూ, దశనూ పూర్తిగా కోల్పోయిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు పన్నుతున్న రాజకీయ వ్యూహాలను అర్థం చేసుకోవడంలో కాంగ్రెస్ నాయకత్వం దారుణంగా విఫలమవుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ నిర్దేశించిన రాజకీయ బాటలోనే నడుస్తూ, ఆయన చేతిలో ఓ పకడ్బందీ కీలుబొమ్మలా మారిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఈవీఎంల పనితీరుపై రచ్చ చేస్తూ, భారత ఎన్నికల సంఘంపై , సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై బహిరంగ సమరం ప్రకటించింది. ఎన్నికల సంఘాన్ని కేవలం బిజెపి మరొక అనుబంధ విభాగంగా ముద్రవేస్తూ ప్రజల్లోకి వెళ్లేందుకు తాపత్రయపడుతోంది. ఇక్కడే కాంగ్రెస్ తన ప్రాథమిక లాజిక్‌ను మిస్సయ్యింది. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఢీకొట్టాల్సింది బిజెపి అనే ప్రత్యర్థి పార్టీని మాత్రమే. కానీ ప్రజాస్వామ్య మూలస్తంభమైన ఎన్నికల సంఘాన్ని బిజెపి రూపంగా చిత్రీకరిస్తూ పోరాడటం ఎంతవరకు సమంజసం?. భారతీయ ఎన్నికల వ్యవస్థ అంత సులువుగా ఫలితాలను మార్చేసే లేదా ప్రభావితం చేసే బలహీనమైన వ్యవస్థ కాదనే సత్యం సగటు పౌరుడికి తెలుసు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోలింగ్ సిబ్బంది, బూత్ లెవెల్ ఆఫీసర్లు , వివిధ పార్టీల ఏజెంట్లు కలసి క్షేత్రస్థాయిలో ప్రక్రియను నిర్వహిస్తారు. లక్షల సంఖ్యలో ఉండే క్షేత్రస్థాయి సిబ్బంది ఏదో ఒక రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తూ, ఓట్లు తీసేయడమో లేదా వేయడమో ఓ ఆదేశంతో చేయడం అసాధ్యం. అంత పెద్ద ఎత్తున అక్రమాలు చేయడం క్షేత్రస్థాయిలో సాధ్యం కాదన్న క్లారిటీ సామాన్య పౌరులకు ఉంది. కానీ, ఈ చిన్న విషయాన్ని పక్కనబెట్టి, ఎన్నికల సంఘాన్ని బూచిగా చూపిస్తూ రాజకీయం చేయడమే బిజెపి పరిచిన అసలైన ట్రాప్ . ఈ ట్రాప్‌లో పడిన కాంగ్రెస్, ప్రజా సమస్యలను వదిలేసి, ఈసీ రాజీనామాల చుట్టూ తిరుగుతూ రోజురోజుకు ప్రజలకు మరింత దూరమవుతోంది.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ , ఈసీ వ్యతిరేక ఉద్యమాల వల్ల సామాన్య ప్రజల జీవనంలో ఎలాంటి అలజడీ లేదు. విపక్షాలు చెప్తున్న ఆరోపణలతో సగటు పౌరులు ఏమాత్రం ప్రభావితం కాలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేపడుతున్న ఈ ఉద్యమాలకు ఎలాంటి ప్రజాదరణ లభించడం లేదు. స్థానిక నేతలు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు ఢిల్లీ వీధుల్లోకి వచ్చి లేదా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నా, ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదు. ఇక్కడొక చేదు రాజకీయ సంకేతాన్ని కాంగ్రెస్ గమనించాల్సి ఉంది. చాలా వరకు ఉత్తరాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అట్టడుగు స్థాయిలో ఉనికే కరువైంది. కాంగ్రెస్ పార్టీకి కొంతమేర బలం ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో, వారు చేస్తున్న ఈ ఉద్యమానికి ఉనికి లేకుండా పోయింది. పార్టీ ఉనికి ఉన్న చోట ఉద్యమానికి స్పందన లేకపోవడం, ఉద్యమం నడిపించాలని చూస్తున్న చోట పార్టీకే పునాదులు లేకపోవడం దేనికి సంకేతం? కాంగ్రెస్ పూర్తిగా ప్రజా పునాదిని కోల్పోయిందనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం కాదా? బిజెపి విసురుతున్న తీవ్ర హిందూత్వ భావజాలాన్ని తట్టుకోవడానికి, దానికి కౌంటర్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ సాఫ్ట్ హిందూత్వ మార్గాన్ని ఎంచుకుంది. అగ్రనేతలు రాముడు, శివుడు అంటూ కొత్త రాజకీయం ప్రారంభించారు. శివుడు మా దేవుడు అంటూ ప్రకటనలు చేస్తున్నారు. గుళ్ల చుట్టూ తిరగడం, కొత్త దీర్ఘాలు తీయడం ప్రారంభించారు. బిజెపి నిర్మించిన అదే పిచ్‌పై బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యూహం వల్ల కాంగ్రెస్‌కు ఒరిగింది ఏమీ లేదు సరే కదా, ఉన్నది ఊడింది. సాంప్రదాయ ముస్లిం ఓటర్లలో అసంతృప్తికి ఇది కూడా ఓ కారణం. కాంగ్రెస్ అవకాశవాద హిందూత్వ ధోరణిని చూసి ముస్లింలు ఆ పార్టీకి దూరమై, సొంత ప్రాంతీయ శక్తులను ఆశ్రయిస్తున్నారు. సాఫ్ట్ హిందూత్వ నాటకాలను అసలైన హిందూ ఓటర్లు ఎంతమాత్రం నమ్మడం లేదు.ఒరిజినల్ హిందూత్వ బ్రాండ్ అందుబాటులో ఉన్నప్పుడు, నకిలీ సాఫ్ట్ వెర్షన్‌ను వారెందుకు ఆదరిస్తారు?. ఫలితంగా, బిజెపి పరిచిన మార్గంలోనే పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ తన పరిధిని నిరంతరం కుంచించుకుపోయేలా చేసుకుంటోంది.కాంగ్రెస్ పార్టీ పెద్దలు గుండెల మీద చేయి వేసుకుని, తమ సామాజిక ఓటు బ్యాంక్ పునాదులు ఎలా కదిలిపోయాయో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సామాజిక వర్గం ఈ రోజు కాంగ్రెస్‌తో ఉంది?. ఓసీలు ఎప్పుడో కాంగ్రెస్ కు దూరమయ్యారు. బిజెపి లేదా స్థానిక ప్రాంతీయ పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్‌ను పూర్తిగా పక్కనబెట్టారు. బిజెపి సాధించిన అతిపెద్ద రాజకీయ విజయం ఓబీసీలను తమ వైపు తిప్పుకోవడం. మిగిలిన ఓబీసీ ఓటు బ్యాంక్ ప్రాంతీయ పార్టీల చేతుల్లో ఉంది. ప్రాంతీయ పార్టీలు, కొత్తగా ఆవిర్భవించిన సొంత వర్గ నేతల ముస్లింలు వైపు వెళ్తున్నారు. దళిత, క్రైస్తవ వర్గాల్లోని ఒక భాగం మాత్రమే ప్రస్తుతం కాంగ్రెస్‌కు మిగిలి ఉన్న బలహీనమైన ఆసరా. అంతేకాదు, కులమతాలకు అతీతంగా ఉండే సమాజంలోని మధ్యతరగతి పౌరులు, విద్యార్థులు, ఉద్యోగులు బిజెపి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే వారైనా సరే? కాంగ్రెస్‌కు ఓటేయడానికి వెనుకంజ వేస్తున్నారు. బిజెపిని వ్యతిరేకించడం సరే, కానీ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ మనల్ని మనం ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చుకోవాలా? బలహీనమైన, దిశాలేని నాయకత్వానికి రాజ్యాధికారం ఇవ్వాలా? అని సగటు మధ్యతరగతి పౌరుడు ఆలోచిస్తున్నాడు. ఈ భయాన్ని, అనుమానాన్ని పోగొట్టడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఢిల్లీలోని ఏసీ గదులు, జంతర్ మంతర్ ధర్నాలు, లాజిక్ లేని ఈసీ వ్యతిరేక పోరాటాల నుంచి బయటకు రావలసి ఉంది. శత్రువు విసిరిన ఎరను మింగి, మోదీ పన్నిన వ్యూహాల్లోనే తిరుగుతూ మా ఓట్లు పోయాయి, వ్యవస్థలు పోయాయి అని రోదించడం వల్ల ఏ రాజకీయ పార్టీకి భవిష్యత్తు ఉండదు.ప్రజాస్వామ్యంలో ప్రజల నిజమైన సమస్యలు ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, గ్రామీణ ప్రాంతాల సంక్షోభం వంటి అంశాలపై నిర్మాణాత్మకంగా పోరాడకుండా, కేవలం వ్యవస్థల వైఫల్యాన్ని వేలెత్తి చూపిస్తూ కాలక్షేపం చేస్తే కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కని రోజులు ముందే ఉన్నాయి. యూపీఏ ప్రభుత్వం రెండో సారి ప్రభుత్వంలో అంత వ్యతిరేకత ఎలా పెరిగిందో.. దాన్ని బీజేపీ ఎలా క్యాష్ చేసుకుందో ఒక్క సారి స్టడీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి తాము చేస్తున్న తప్పులేమిటో.. నడవాల్సిన బాట ఏమిటో అర్థమవుతుంది. కానీ కాంగ్రెస్‌కు అలాంటి ఆలోచనలు లేవు.పాత పునాదులు కదిలిపోయాయి.. ఉన్న ఓటు బ్యాంకులు కరిగిపోయాయి.. ప్రత్యామ్నాయ ఓటర్లు ముఖం చాటేస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకత్వం కళ్లు తెరచి, తమ వ్యూహాత్మక అంధత్వాన్ని వీడి, ప్రజాక్షేత్రంలో అసలైన రాజకీయం చేయకపోతే? సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ మహావృక్షం, మోదీ వేసిన రాజకీయంలో శాశ్వతంగా ఓటమి పాలైన ఓ సాధారణ ఆటగాడిగానే మిగిలిపోవడం ఖాయం!

# నిరంతర విద్యుత్తు ఏమైపాయె?



రాష్ట్రంలో విద్యుత్తు కోతలు రైతులను కంటతడి పెట్టిస్తున్నాయి. వ్యవసాయానికి సరిపడా కరెంటు అందడం లేదు. రైతులు సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలు చేస్తున్నారు.వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు విద్యుత్తు అంతరాయాలు అదనపు భారంగా మారుతున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్‌లో పలు ప్రాంతాల్లో రైతులు నిరసనలకు దిగారు. ఈ పరిస్థితుల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా ఇప్పుడు ఏమైపోయిందన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతున్నది. ప్రభుత్వం చెప్తున్న విద్యుత్తు సరఫరా లెక్కలకు, రైతులు అనుభవిస్తున్న వాస్తవ పరిస్థితులకు మధ్య తేడా ఎందుకు కనిపిస్తున్నది? ఈ ప్రశ్నలకు ప్రభుత్వ పెద్దలు రాజకీయ ఆరోపణలతో ఎదురుదాడికి పాల్పడకుండా వాస్తవాలతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది. రైతుల పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. సరిపడా ఎరువులు దొరకక ఆందోళనలో చిక్కుకున్నారు. ఇటువంటి సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో విద్యుత్తు కోతలు మరో సంక్షోభాన్ని సృష్టించాయి. ఆ సంక్షోభంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళల్లో పొలాలకు వెళ్లాల్సి రావడం, మోటార్ల వద్ద వేచి ఉండటం, తక్కువ వోల్టేజీతో పంపుసెట్లు దెబ్బతినడం వంటి సమస్యలతో రైతులు నష్టపోతున్నారు. విద్యుత్తు అంతరాయాలతో పంటకు సరైన సమయంలో నీరు అందకపోతే దిగుబడి తగ్గుతుంది. పంట నష్టపోతే దాని ప్రభావం తర్వాతి సాగు పెట్టుబడులపైనా పడుతుంది. విద్యుత్తు కోతల సమస్య సాగుతోనే ఆగిపోదు. చిన్న పరిశ్రమలు, వర్క్‌షాపులు, దుకాణాలు, సేవారంగ సంస్థల పని కూడా విద్యుత్తుపై ఆధారపడుతుంది. కోతల వల్ల ఉత్పత్తి నిలిచిపోతుంది. పనివేళల నష్టం, జనరేటర్ల ఏర్పాటుతో ఖర్చులు పెరుగుతాయి. గృహ వినియోగదారులపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతుంది. ప్రజలకు అవసరమైన మేరకు విద్యుత్తును అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చూడాలి. లోటు ఏర్పడితే ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోళ్లు చేయాలి. ఇందుకోసం ప్రణాళికతో పని చేయాలి. బొగ్గు సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలి. ఉత్పత్తి కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలి. ప్రసార, పంపిణీ వ్యవస్థలను పటిష్టం చేయడం కూడా అంతే ముఖ్యం. విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్న కొద్దీ ముందస్తు ప్రణాళిక అవసరం పెరుగుతుంది. రాష్ట్రంలో 202425 ఆర్థిక సంవత్సరంలో నమోదైన విద్యుత్తు గరిష్ఠ డిమాండ్ 17,162 మెగావాట్లు కాగా, 202526లో అది 18,548 మెగావాట్లకు చేరింది. అంటే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, కొనుగోళ్లు, సరఫరా వ్యవస్థలను నిరంతరం బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. ఏ ప్రాంతంలో ఎంత విద్యుత్తు సరఫరా చేస్తున్నారు? ఎంతసేపు అంతరాయాలు ఏర్పడుతున్నాయి? అందుకు కారణం ఏంటో చెప్పాలి. ఉత్పత్తి తగ్గిందా? స్థానిక లైన్లు/ట్రాన్స్‌ఫార్మర్లలో సమస్యలు ఏమైనా ఉన్నాయా? ప్రజలకు వెల్లడించాలి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తును సరఫరా చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అదే స్థాయి సేవను కొనసాగించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నది? అంటే సమాధానం లేదు. విద్యుత్తు కొనుగోళ్లకు సంబంధించిన ఒప్పందాలు, ఉత్పత్తి కేంద్రాల పనితీరు, బొగ్గు నిల్వలు, సరఫరా వ్యవస్థలోని బలహీనతలపై శ్వేతపత్రం విడుదల చేయాలి. గత ప్రభుత్వంపై అక్కసుతో అనసవర నిందలు వేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఈ విషయం కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలి. విద్యుత్తు సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం తక్షణ, దీర్ఘకాలిక చర్యలను సమాంతరంగా చేపట్టాలి. ముందుగా వ్యవసాయానికి నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా షెడ్యూల్‌ను గ్రామాల వారీగా ప్రకటించాలి. అనివార్యమైన అంతరాయాలు ఏర్పడితే రైతులకు ముందుగానే సమాచారం అందించాలి. సబ్ స్టేషన్లలో సరఫరా సమయాలను నమోదు చేసి, వాటిని ప్రజలకు అందుబాటులో పెట్టాలి. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తక్కువ వోల్టేజీ సమస్యలను పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పరిశీలించాలి. ఓవర్‌లోడింగ్ ఉన్న ప్రాంతాల్లో అవసరమైన సాంకేతిక మార్పులు చేపట్టాలి. మరమ్మతులు, నిర్వహణను ముందస్తు స్పష్టమైన ప్రణాళిక అమలు చేయాలి. విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యం, బొగ్గు సరఫరా, విద్యుత్తు కొనుగోళ్లను సమీక్షిస్తూ నెల ముందుగానే అంచనా వేయాలి. సౌర విద్యుత్తు ఉత్పత్తిని పెంచడంతోపాటు, అవసరమైన చోట నిల్వ సాంకేతికతను అభివృద్ధి చేయడం కూడా దీర్ఘకాలిక పరిష్కారంలో భాగం కావాలి. విద్యుత్తు సంస్థల ఆర్థిక పరిస్థితిని నిర్లక్ష్యం చేయకూడదు. సరఫరా వ్యయం, ఒప్పందాలు, బకాయిలు, రాయితీల చెల్లింపులపై పారదర్శకత అవసరం. విద్యుత్తు నాణ్యత, సరఫరా తగ్గకూడదు. ఉచిత విద్యుత్తు పథకాలు కొనసాగించాలి. అవసరమైన నిధులు, విద్యుత్తు లభ్యతపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి. అనుభవ రాహిత్యంతో వ్యవహరిస్తున్న సీఎం భేషజాలకు పోకుండా ప్రజల ఇబ్బందులను పరిష్కరించేలా కృషి చేయాలి. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేవని ప్రభుత్వం బుకాయిస్తున్నది. మరి సబ్‌స్టేషన్ల వద్ద రైతులు ఎందుకు నిరసనలు తెలుపుతున్నారో మంత్రులు వివరించాలి. సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలి. ఎక్కడైనా సరఫరా లోపం ఉంటే బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ సాధించిన అభివృద్ధిలో వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు కీలక పాత్ర పోషించాయి. ఆ ప్రగతి కొనసాగాలంటే విద్యుత్తు సరఫరాలో స్థిరత్వం ఉండాలి. ప్రభుత్వం ముందున్న పని ఒక్కటే. విద్యుత్తు సరఫరాపై ప్రకటనలు ఎన్ని చేశారనేది కాదు, ప్రజలకు నాణ్యమైన కరెంటును ఎంత నిరంతరంగా అందించారనేది ముఖ్యం. మాటల కు, చేతలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తేనే విద్యుత్తు కోతల సమస్యకు పరిష్కారం లభిస్తుంది. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేవని ప్రభుత్వం బుకాయిస్తున్నది. మరి సబ్‌స్టేషన్ల వద్ద రైతులు ఎందుకు నిరసనలు తెలుపుతున్నారో మంత్రులు వివరించాలి. సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలి. ఎక్కడైనా సరఫరా లోపం ఉంటే బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడం ప్రభుత్వ బాధ్యత. తెలంగాణ సాధించిన అభివృద్ధిలో వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు కీలక పాత్ర పోషించాయి.

# యూత్ పెట్టే పరీక్షలో మోదీ పాసవుతారా?

హార్దిక్ పటేల్ ఎవరికైనా గుర్తున్నాడా? ఒక దశాబ్దం క్రితం వార్తా పత్రికల ఫ్రంట్ పేజీలలోను, టెలివిజన్ ప్రైమ్--టైమ్ ప్రసారాలలోనూ అతడికి చాలా ప్రాధాన్యం లభించింది. 2015లో గుజరాత్‌లో పాటీదార్ సామాజికుల ఆందోళనకు పటేల్ నాయకత్వం వహించినప్పుడు అతడి వయసు 22 సంవత్సరాలే. హార్దిక్ ర్యాలీలు ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కుదిపివేశాయి. దానికి గడ్డు పరిస్థితులను సృష్టించాయి. అవి చివరకు 2016లో ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ నిష్క్రమణకు దారితీశాయి. నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీని సవాల్ చేసిన ఆ యువకుడు ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే! తిరుగుబాటు నుంచి పాలకపక్షం శ్రేణుల్లోకి హార్దిక్ ప్రస్థానం 'గుజరాత్ మోడల్ ఆఫ్ మేనేజింగ్ డిసెంట్' (భిన్నాభిప్రాయాలు, నిరసనలను అణచివేయడంలో గుజరాత్ విధానం)ను విశదం చేస్తుంది. ఒక ఉద్యమాన్ని రాజ్యాధికారంతో అణచివేసేందుకు మీరు ప్రయత్నించవచ్చు లేదా ఆ ఉద్యమ ప్రధాన నాయకులను అధికార రాజకీయ వ్యవస్థలో భాగస్వాములుగా చేసుకోవచ్చు. నిరసనకారుడు ఒక భాగస్వామిగా మారవచ్చు, ఆందోళనకారుడు అస్మదీయుడు కాగలడు. అయితే ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇప్పుడు ఎదుర్కోవలసిన ప్రశ్న-- బలవంతపెట్టడం లేదా కలుపుకుపోవడం, లేక ఆ రెండు పద్ధతుల కలగలుపుతో గుజరాత్‌ను పాలించిన రీతిలో విశాల భారత్‌ను పరిపాలించడం సాధ్యమేనా? ఢిల్లీలో ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకారులపై దమనకాండ ఆ సవాల్‌కు ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన నిరసనలను భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు ముందస్తుగా సీజేపీ నిరసనకారులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రజలు నిరసన ప్రదేశానికి చేరకుండా అవరోధాలు కల్పించారు. వందలాది యువజనులను అదుపులోకి తీసుకుని తాత్కాలిక డిటెన్షన్ సెంటర్లకు తరలించారు. ఈ పరిణామాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులు కూడా పోలీసు ప్రతాపాలకు గురయ్యారు. సాధారణంగా ద్వైధీభావంతో వ్యవహరించే సుప్రీంకోర్టు సైతం నిరసన తెలిపే స్వేచ్ఛ ఒక ప్రాథమిక హక్కు అని మరోసారి నొక్కి చెప్పిందంటే పోలీసులు వ్యవహరించిన తీరు ఎంత అప్రజాస్వామికంగా ఉన్నదో అర్థమవుతుంది. ప్రతిపక్షాల మరో అరాచక ఆందోళనను తాము ఎదుర్కొంటున్నట్టు మోదీ సర్కార్ విశ్వసించి ఉండవచ్చు. విపక్షాల నిరసనను పోలీసులతో అదుపుచేయవచ్చని, రాజకీయ దురుద్దేశాలతో ఆ నిరసనకు పూనుకున్నాయని కొట్టివేయవచ్చని కూడా పాలకులు భావించి ఉండవచ్చు. నిరసనల నిర్వాహకులను అరెస్ట్ చేయడం ద్వారా వాటి ప్రభావాన్ని నివారించవచ్చని వారు అనుకుని ఉండవచ్చు. అయితే ఆ అంచనా పూర్తిగా ప్రమాదకరమైన తప్పుడు ఆలోచనే. ఢిల్లీ పరిణామాలు ఈ విషయాన్నే ధ్రువపరుస్తున్నాయి. ఇది సీఏఏ (పౌరసత్వ చట్ట సవరణ) వ్యతిరేక ఆందోళన కాదు. ఆ సందర్భంలో నిరసనకారులను జాతి వ్యతిరేకులు అని అధికార వర్గాలు నిత్యం నిందించాయి. వారిలో ఒకరైన ఉమర్ ఖలీద్ 2020 నుంచి జైలులో ఉన్నాడు. ఇది మూడు కొత్త వ్యవసాయ చట్టాలపై ప్రజ్వరిల్లిన రైతుల ఉద్యమం కూడా కాదు. ఉద్యమించిన రైతులను ప్రభుత్వం తొలుత ప్రతిఘటించింది. వారిలో కొందరు ఖలిస్థానీలు అని కూడా ఆరోపించింది. అంతిమంగా నవంబర్ 2021లో ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవడం మోదీ సర్కార్‌కు అనివార్యమయింది. ఈ ఉదంతాలు అన్నీ ప్రజా ఉద్యమాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వ సంసిద్ధతను తెలియజేశాయి. ప్రస్తుత ఉద్యమం విసురుతున్న సవాల్ స్వభావాన్ని ప్రభుత్వం అర్థం చేసుకున్నదా లేదా అన్నది ఈ నాటి ఒక ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే ఇది కాంగ్రెస్, రాహుల్‌గాంధీ లేదా కొన్ని ప్రాంతీయ రాజకీయ పక్షాలతో వ్యవహరించడమంత తేలికైన విషయం కాదు, బీజేపీకి ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రాంగం ఉన్నది. గత పదేళ్లుగా ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్నికలలో అప్రతిహతంగా గెలుస్తూ వస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడు సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఉన్నా, లేకపోయినా తమ ప్రత్యర్థులతో సమర్థంగా పోటీ పడేందుకు అవసరమైన సమస్త వనరులు తమకు ఉన్నాయనే ధీమా బీజేపీ నాయకులకు ఉన్నది. అయితే ప్రస్తుత సవాల్ ఒక సంప్రదాయ రాజకీయ పక్షం నుంచి వచ్చింది కాదు. రాజకీయ నాయకుల తీరుతెన్నుల పట్ల ఏ మాత్రం సహనం లేని యువ భారతీయులు విసిరిన సవాల్ అది. సంప్రదాయ రాజకీయ ప్రత్యామ్నాయాలను కూడా వారు విశ్వసించరు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాలకులతో ఘర్షణపడినప్పుడు వారు కోల్పోయేది కూడా ఏమీ లేదు. మరి ఇటువంటి యువ భారతీయుల నుంచి సవాల్ ఎదురయినప్పుడు పాలకులు ఎలా ప్రతిస్పందించాలి? వారి ఆగ్రహం పాలకులకు పూర్తిగా ఒక భిన్నమైన రాజకీయ సవాల్‌ను విసిరింది, సందేహం లేదు. ప్రతిస్పందన కూడా భిన్నమైన రీతిలో ఉండితీరాలి. అయితే తాము ఎదుర్కొంటున్న శక్తిని మోదీ ప్రభుత్వం తక్కువగా అంచనా వేసిందని భావించేందుకు ఆస్కారమున్నది. గత మేలో సీజేపీ తొలుత ప్రజాజీవితంలో ప్రత్యక్షమయినప్పుడు ప్రభుత్వమూ, దాని మద్దతుదారులు దానిని కొట్టివేశారు, తేలికగా తీసుకున్నారు. గౌరవప్రదంగా లేని పేరు, మీమ్స్ ఆధారిత రాజకీయాలు దానిని దూషణ భూషణలకు గురిచేశాయి. సీజేపీతో వచ్చే ముప్పు ఏమీ లేదని భావించినందునే జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనకు దానిని అనుమతించారు. అయితే నీట్ ప్రశ్నపత్రాల లీక్ విషయంలోను, తమ భవిష్యత్తు విషయంలోనూ యువ భారతీయుల వ్యాకులత, ఆగ్రహావేశాలు అంత తేలిగ్గా సమసిపోయేవి కావు. సీజేపీ ఉద్యమం విద్యార్థులు, యువజనులకే పరిమితం కాకుండా విశాల ప్రజాశ్రేణుల మద్దతును పొందింది. నీట్ ప్రశ్నపత్రాల వివాదంపై ప్రభుత్వ ప్రతిస్పందన రాజకీయ పర్యవసానాలకు దారితీసింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనివార్యమయింది. ప్రస్తుత ఉద్యమం ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతోంది. ప్రతిపక్షాలు ఉద్యమించీ ఉద్యమించీ అలసిపోయి మిన్నకుండి పోతాయని ప్రభుత్వం భావిస్తుందేమో. కానీ నిరసనకారుల పట్ల పోలీసులు వ్యవహరించిన దృశ్యాలు ప్రజల మనః ఫలకాల నుంచి అంత త్వరగా చెరిగిపోతాయా? యువ నిరసనకారులపై హిందూ రక్షాదళ్ అనే హిందుత్వ బృందం దాడుల విషయమేమిటి? అటువంటి సంఘటనలపై విచారణ తప్పనిసరి. వాటికి జవాబుదారీతనం లేకపోతే ఎలా? మౌనం వహించడం సరికాదు. యువజనులపై పోలీసుదాడుల దృశ్యాలు డిజిటల్ విశ్వంలో వెన్వెంటనే వ్యాపించాయి. ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే టీవీ చానెళ్లు సైతం ఆ ఉదంతాలకు సంబంధించిన వార్తల ప్రసారాన్ని ఉపేక్షించలేకపోయాయి. ఇక్కడ తరాల అంతరం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేయడం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న మంత్రులు, రాజకీయవేత్తలు ఉన్న ప్రపంచం... రాజకీయ సమాచారాన్ని స్వతస్సిద్ధంగా సృష్టించి, పంచుకుంటూ, స్పందిస్తున్న యువజనులు ఉన్న ప్రపంచం ఒకటి కావు. అవి పూర్తిగా భిన్నమైనవి. ఒక మంత్రి పక్కా ప్రణాళికతో అత్యంత జాగ్రత్తగా రూపొందించిన సందేశం ప్రజలలోకి విస్తృతంగా వెళ్లవచ్చు. అయితే వారు దానికి ఎలా స్పందించాలో అది నిర్దేశించలేదు. డిజిటల్ ప్రజారంగం ఒక టెలివిజన్ స్టూడియోకు భిన్నమైనది. టీవీ స్టూడియోలో అయితే ఎవరు, ఎప్పుడు మాట్లాడాలో ప్రభుత్వం నిర్ణయించగలదు. డిజిటల్ విశ్వం విషయంలో అటువంటిది కుదరదు. ఈ కారణంగానే ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవల్సిన అవసరమున్నది. ప్రజాస్వామిక జవాబుదారీతనం అనేది ఉద్యోగాలు, ధరల పెరుగుదల, పరీక్షల నిర్వహణ, తమ భావి అవకాశాలపై వ్యాకులతల నుంచి వేరుగా ఉండే అంశం కాదని యువ భారతీయులు భావిస్తున్నారు. ఈ దృష్ట్యా ప్రస్తుత ఆందోళనల పట్ల మోదీ ప్రభుత్వం భిన్న దృక్పథంతో వ్యవహరించవలసిన అవసరమున్నది. భారత్ అంటే కేవలం గుజరాత్ మాత్రమే కాదు కదా. గుజరాత్ నమూనా పూర్తిగా ఒక అత్యంత కేంద్రీకృత రాజకీయ నాయకత్వం ప్రాతిపదికన రూపొందింది.

## మద్ది కాయల ఓంకార్‌కు ఘన నివాళులు..




**బెల్లంపల్లి,అక్టోబర్17(సూర్యరేఖ)** ఎంసీపీఐ(యు)పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 18వ వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లిలోని ఆయన స్మారక స్థూపం వద్ద పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజాస్వామ్య హక్కులు--నియంతృత్వ ధోరణులు--వామపక్షాల కర్తవ్యం అనే అంశంపై సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి, సభాధ్యక్షుడు పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ... మతోన్మాద,దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయంగా మార్క్సిజం,అంబేద్కర్ ఆలోచనా విధానాలు మార్గదర్శకమని పేర్కొన్నారు .ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు శ్రామిక వర్గాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మండల కార్యదర్శి సతీష్,మహిళా సమాఖ్య నాయకులు కాంపల్లి రాధ,దుర్గం లక్ష్మి,కామెర పద్మ, యువజన,విద్యార్థి నాయకులు నరేష్,శేఖర్,సాయి, రామ్,మహేష్,ఆకాష్,అరుణ్,వివిధ మండలాల నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ట్రాక్టర్ కొనుగోలుదారుకు గుడిపుడి నవీన్ రావు అభినందనలు..

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన దిగజర్ల శంకర్..

బావోజిగూడెంలో రైతు ఇంట కొత్త ట్రాక్టర్ సందడి



**మరిపెడ,అక్టోబర్17(సూర్యరేఖ)**వ్యవసాయ రంగంలో రైతులకు ట్రాక్టర్లు ఎంతో కీలకంగా మారుతున్న నేపథ్యంలో మరిపెడ మండలం బావోజిగూడెం గ్రామానికి చెందిన దిగజర్ల శంకర్ నూతనంగా జాన్ డీర్ ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు,స్నేహితులు, గ్రామస్తుల్లో ఆనందం నెలకొంది. నూతన ట్రాక్టర్ కొనుగోలు చేసిన అనంతరం దిగజర్ల శంకర్ శనివారం మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. నూతన ట్రాక్టర్ కొనుగోలుతో వ్యవసాయ పనులకు మరింత సౌలభ్యం కలుగుతుందని,సాగు పనులను సకాలంలో నిర్వహించేందుకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ ముందుకు సాగడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. నూతన ట్రాక్టర్ కొనుగోలు చేసిన దిగజార్ల శంకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బావోజిగూడెం గ్రామ సర్పంచ్ భూక్య శంకర్, ఉప సర్పంచ్ మేడిదపల్లి ఎల్లయ్య,దిగజర్ల పట్టాభి,హనుమంతు,చందావెంకన్న,హరినాద్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ముందు చూపు లేకనే విద్యుత్ కోతలు.

ఎమ్మెల్యే కె.వి.ఆర్




**కామారెడ్డి,అక్టోబర్17(సూర్యరేఖ)** రైతులకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనత పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో సబ్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా చేయటం జరిగింది. అనంతరం విద్యుత్ ఎస్ఈకి సాల్యనాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు,బీజేఎల్పీ ఉపనేత శ్రీకాటిపల్లి వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ. ..ప్రభుత్వానికి ముందు చూపు లేకనే రైతులు విద్యుత్ కోతలు ఎదుర్కోవాల్సి వస్తుందని,ఎలెనినో వల్ల సమస్య ఉంటుందని 6నెలల ముందే తెలిసినా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదనీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాళేశ్వరం పేరిట గత ప్రభుత్వాన్ని విమర్శించడంపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యల పరిష్కారంపై పెట్టడం లేదనీ అన్నారు. ఈ పంటకి నీళ్ళు తప్పనిసరిగా ఇవ్వాలనీ,యాసంగి పంటకి క్యాబ్ ప్రణాళిక ఇప్పుడే తయారు చేయాలనీ డిమాండ్ చేశారు. లేకపోతే త్రాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందనీ అన్నారు.

## బొప్పారంలో తాగునీటి సమస్యకు పరిష్కారం..

వెంటనే స్పందించి కొత్త మోటార్ ఏర్పాటు చేసిన సర్పంచ్ ఎం.డి.ఇబ్రహీం



**నెన్నెల,అక్టోబర్17(సూర్యరేఖ)** నెన్నెల మండలం బొప్పారం గ్రామంలో తాగునీటి మోటార్ కాలిపోవడంతో ఏర్పడిన నీటి సమస్యను సర్పంచ్ ఎం.డి.ఇబ్రహీం వెంటనే స్పందించి పరిష్కరించారు. మోటార్ కాలిపోయిన విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా,ఆయన వెంటనే కొత్త మోటార్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు సభ్యురాలు నారా నవ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి ఘనంగా పసుపు కుంకుమ అర్చన..



**ఖమ్మం,అక్టోబర్17(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పడమట లోకారం గ్రామంలో దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీమహాలక్ష్మి అమ్మవారికి సుమారు 300 మంది మహిళలు ఘనంగా పసుపు కుంకుమ అర్చనను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ కళ్యాణపు నవ్య కొండలరావు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది గ్రామస్తులు సహకారంతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నవ్య కొండలరావు దంపతులు మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని పడమట లోకారంతో పాటు కల్లూరు మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ నాయకులు భవాని కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందించడమే లక్ష్యం..

సర్పంచ్ బానోత్ కొండయ్య..

నేతావత్ పర్కజాల తండా గ్రామ పంచాయతీలో గ్రామసభ..

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమీక్ష..





**మరిపెడ,అక్టోబర్18 (సూర్యరేఖ)** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తోందని నేతావత్ పర్కజాల తండా గ్రామ సర్పంచ్ బానోత్ కొండయ్య అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని నేతావత్ పర్కజాల తండా గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయన అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తీరుపై సమీక్ష నిర్వహించి,పథకానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అంశాలను సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ కొండయ్య మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి లబ్ధిదారుల వివరాలను సమీక్షిస్తూ,అర్హులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి అశోక్,వార్డు సభ్యులు బానోత్ అమ్మి,బానోత్ బాల,నేతావత్ పద్మ,నేతావత్ కృష్ణ,ఆశా వర్కర్ సునీత,సీఏ మోతిలాల్,యువ నాయకులు వెంకన్నగౌడ్, లింగ,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి..

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**అమీర్ పేట,అక్టోబరు17(సూర్యరేఖ)** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగస్వాములయ్యేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. అమీర్ పేట డివిజనులోని లీలానగర్ లో రూ.6లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...త్వరలో మహబూబ్ నగర్, రంగారెడ్డి,హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఈ నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అర్హులైన వారు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. నవంబరు 6వరకు ఓటు నమోదుకు అవకాశం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,జలమండలి డీజీఎం ఆశిష్,శానిటేషన్ డీఈ వెంకటేష్, జిహెచ్ఎంసీ ఏఈ జమీర్,డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు,నాయకులు అశోక్ యాదవ్,దాడి ప్రవీణ్ రెడ్డి,నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ,కట్టా బలరాం,ప్రదీప్ గౌడ్, గోపిలాల్ చౌహన్,వనం శ్రీనివాస్,రాజు,ఉత్తమ్ సింగ్, పప్పు సింగ్,ప్రదీప్,కాలనీ వాసులు శ్రీనివాస్, వీరభద్రరావు,వెంకటరాజం,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## జైభవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి జాగారం..

రాముచారి



**సికింద్రాబాద్,అక్టోబర్17(సూర్యరేఖ)** జైభవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో రాముచారి నేతృత్వంలో అమ్మవారి జాగారం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ నాయకుడు ,తెలంగాణ ఉద్యమకారుడు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మందా జగన్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మందాజగన్ మాట్లాడుతూ.. .అమ్మవారి నామస్మరణతో జాగారం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో సుఖశాంతులు,సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ,బీజేపీ సీనియర్ నాయకుడు రవి ప్రసాద్ గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మల్లేష్,పంపరి యాదగిరి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాబా వివేక్‌పురి మహారాజ్ ఆశీస్సులు పొందిన డాక్టర్ పాండురంగాచారి..

సరస్వతీదేవి పూజ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు,పెన్నుల పంపిణీ



**బెల్లంపల్లి,అక్టోబర్17(సూర్యరేఖ)** బెల్లంపల్లి ఉజ్జయిని నుంచి బెల్లంపల్లికి విచ్చేసిన శ్రీశ్రీ బాబా వివేక్‌పురి మహారాజ్‌ను బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి డీవైసీఎంఓ డాక్టర్ పాండురంగాచారి దర్శించు కుని ఆశీస్సులు పొందారు .బాబాదర్శనం చేసుకుని ఆయన ఆశీస్సులు పొందడం తనకు ఎంతో ఆనందాన్ని,ఆధ్యాత్మిక సంతృప్తిని కలిగించిందన్నారు. శరన్నవరాత్రుల్లో భాగంగా సరస్వతీ దేవిపూజ సందర్భంగా డాక్టర్ పాండురంగాచారి విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని,మంచి విద్యతోనే జీవితంలో అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. బెల్లంపల్లికి బాబా రావడం భక్తులకు అదృష్టంఉజ్జయిని నుంచి శ్రీశ్రీ బాబావివేక్‌పురి మహారాజ్ బెల్లంపల్లికి విచ్చేసి భక్తులకు ఆశీస్సులు అందించడం ఎంతో సంతోషకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, భవానీ దుర్గామాత భక్తుడు గోమాస తిరుపతి పేర్కొన్నారు. తన ఆహ్వానం మేరకు బాబా బెల్లంపల్లికి విచ్చేయడం భక్తులకు లభించిన ఆధ్యాత్మిక భాగ్యమని తెలిపారు. బాబాదర్శనం, ఆశీస్సులు పొందిన డాక్టర్ పాండురంగాచారి ఆనందం వ్యక్తం చేశారు. బాబా ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో శరన్నవరాత్రి ఉత్సవాలు..





## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,అక్టోబర్17(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని పలు దేవాలయాలు,దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాలు,మండపాల వద్ద నిర్వాహకులు, భక్తులు ఆయనకు స్వాగతం పలికారు.ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని సహస్ర లింగేశ్వరస్వామి దేవాలయం, కాప్రా కందిగూడ డివిజన్‌లోని నల్ల పోచమ్మ దేవాలయం,భవానీనగర్ సంక్షేమ సంఘం సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం, కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడలోని సింహవాహన యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం,వాంపుగూడ డివిజన్‌లోని గోపాల్ రెడ్డినగర్ సంక్షేమ సంఘం,సాయిబాబా నగర్‌లోని పోచమ్మతల్లి యువజన సంఘం,ఆదిశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.పద్మశాలి టౌన్‌షిప్‌లోనూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... నాచారం శ్రీమహంకాళి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ప్రతిరోజూ ఒక్కోరూపంలో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించడం మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.తెలంగాణలో దసరా పండుగను ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటారని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు.నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్‌పాల్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి,పావనిరెడ్డి, సీతారాంరెడ్డి,అంజిరెడ్డి,మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు విట్టల్ నాయక్,డివిజన్ అధ్యక్షులు టీలు యాదవ్,శ్రీహరి, ప్రకాశ్ రెడ్డి,మైనారిటీ విభాగం అధ్యక్షుడు అజీజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద శ్రీనివాస్, పెద్ద నాగరాజు,కొబ్బరి నాగశేషు,కొబ్బరి నాగరాజు, మురళి, భూపాల్ రెడ్డి,సుంకు శ్రీకాంత్ రెడ్డి,రఘు, సుజిత్ రెడ్డి,సింగిరెడ్డి వికాస్ రెడ్డి,రాకేష్ యాదవ్, పూర్ణ యాదవ్,బట్టల శ్రీను,జగదీష్,శివన్న తదితరులు,ఆలయ కమిటీల సభ్యులు,డివిజన్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ డివిజన్‌లో రూ.56లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం:

**బీరప్పగడ్డ,అక్టోబర్17(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బీరప్పగడ్డ డివిజన్‌లో సుమారు రూ.56లక్షల వ్యయంతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.శంకరయ్య కిరాణాషాపు నుంచి శ్రీనగర్ కాలనీలోని అక్రమ్ ఇంటి వరకు నిర్మిస్తున్న ఈ రోడ్డు పనులను పరిశీలించి,అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు.నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,కాంట్రాక్టర్ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని అన్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో బస్తీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కాలనీల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ,వాటిని నాణ్యతతో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఏదుల్ల కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్, కాలేరు నర్సింగ్ రావు,బాలకృష్ణగౌడ్,బంటిగౌడ్, బాలాజీ,అక్రమ్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అందరూ పాల్గొని దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి..

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.



**కామారెడ్డి,అక్టోబర్17(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు.శనివారం ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన దసరా ఉత్సవ కమిటీని నియమించినట్లు వెల్లడించారు.25మంది కమిటీ సభ్యులు ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములు కానున్నారు.

ఈ సందర్భంగా దసరా ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను షబ్బీర్ అలీ స్వయంగా పరిశీలించి,కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు.

ఈ ఉత్సవాలను కులమతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.స్థానిక ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు పంపించి ఉత్సవాలకు ఆహ్వానించనున్నట్లు తెలిపారు.

**అన్నిశాఖల అధికారులతో సమీక్ష..**

దసరా ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు మున్సిపల్, రెవెన్యూ,వైద్య ఆరోగ్య,క్రీడలు,పోలీస్,అగ్నిమాపక, విద్యుత్,ట్రాఫిక్ తదితర శాఖల అధికారులతో షబ్బీర్ అలీ సమీక్ష నిర్వహించారు.ఉత్సవాలకు వచ్చే ప్రజల భద్రత,సౌకర్యాల విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**ప్రజల సౌకర్యాలకు ప్రత్యేక ఏర్పాట్లు..**

ఉత్సవాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీటి సదుపాయం, భద్రతా ఏర్పాట్లు,మరుగుదొడ్లు,ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.

# చిలుకానగర్ శివాలయంలో వరుణయాగం నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## సమృద్ధిగా వర్షాలు కురిసి,పంటలు పుష్కలంగా పండాలి..ప్రత్యేక పూజలు



**చిలుకానగర్,అక్టోబర్17(సూర్యరేఖ)** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి,పంటలు పుష్కలంగా పండి,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చిలుకానగర్ శివాలయంలో వరుణ యాగం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి,వరుణ దేవుడి ఆశీస్సులతో రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థించారు.రైతులకు సాగునీరు సమృద్ధిగా అందాలని,పంటలు బాగా పండి రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నారు.ప్రకృతి అనుకూలించి చెరువులు, కుంటలు నీటితో కళకళలాడాలని,వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని,తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వరుణ యాగం సందర్భంగా ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ జాంబవంత్ యూత్ అసోసియేషన్ అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆవులగడ్డ శ్రీనివాస్ యాదవ్



**రామంతాపూర్,అక్టోబర్17(సూర్యరేఖ)** రామంతాపూర్ రాజేంద్రనగర్ కాలనీలో జాంబవంత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆవులగడ్డ శ్రీనివాస్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ,లోకకల్యాణం కోసం ప్రార్థనలు నిర్వహించారు .ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని, సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మండపంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు.రాజేంద్రనగర్ కాలనీలో జాంబవంత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు భక్తుల సందడితో కొనసాగుతున్నాయి. ఉత్సవాల నిర్వహణలో అసోసియేషన్ సభ్యులు చురుకుగా పాల్గొంటూ భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జాంబవంత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయి, ప్రధాన కార్యదర్శి రవి మస్కా,అసోసియేషన్ సభ్యులు,స్థానిక నాయకులు,కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతరావు ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద బిసీ ర్యాలీ..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్17 (సూర్యరేఖ)** తెలంగాణ బీసీ సంక్షేమం మరియు అభివృద్ధిశాఖ సలహాదారు హనుమంతరావు నాయకత్వంలో శనివారం మదీనా సర్కిల్ వద్ద నుండి చార్మినార్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ...జ్ఞానేష్ కుమార్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వి.హెచ్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా,ఖైరతాబాద్ డిసీసీ అధ్యక్షులు మోతె రోహిత్,చార్మినార్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముజీబుల్లా షరీఫ్,మాజీ ఇంచార్జి కె.వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాతా రాణిపూజా,అర్చన,అన్నప్రసాద కార్యక్రమంలో మిత్ర కృష్ణ..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్17(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్లగడ్డ హరిదాసు పుర తదితర ప్రాంతంలో దసరా నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మండపాలలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారి పూజా అర్చన మరియు అన్నప్రసాద కార్యక్రమాలల్లో ముఖ్యఅతిధిగా మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాలకృష్ణ (మిత్రకృష్ణ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మిత్రకృష్ణను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి శాలువాలతో సత్కరించి,వారి చేతుల మీదుగా అమ్మవారికి పూజలు నిర్వహించి.తీర్థ ప్రసాదాలను అందజేశారు.అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మమ్మల్ని ముఖ్యఅతిథులుగా ఆహ్వానించి గౌరవించిన నిర్వాహకులకు మిత్రకృష్ణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భముగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ...ముందస్తుగా మీకు,మీ కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు దసరా మరియు శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మన సనాతన ధర్మ పరిరక్షణకు,ఆధ్యాత్మిక చైతన్యానికి,సమాజంలో ఐక్యతకు ఎంతో దోహదపడతాయన్నారు.అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిత్రకృష్ణతో పటు విజయ్ ముదిరాజ్,ఉమేష్ మహిస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు రఘు మృతి...సంతాపం ప్రకటించిన టీడబ్ల్యూజేఎఫ్.



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్17 (సూర్యరేఖ)**సీనియర్ జర్నలిస్టు, ఆర్ఎన్ఏ న్యూస్ ఏజెన్సీ చీఫ్ ఎడిటర్ అవ్వారి రఘు అకాల మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తుంది.ఆయన మృతి మీడియా రంగానికి తీరని లోటని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన రఘు..1986లో ఉదయం పత్రికలో సబ్ ఎడిటర్ గా కెరీర్ ప్రారంభించి ,క్రిష్ణపత్రిక,వర్తమానం,నేటినిజం తదితర మీడియా సంస్థల్లో బ్యూరో చీఫ్ గా పనిచేశారని,ఆ తర్వాత టీవీ5లో చీఫ్ సబ్ ఎడిటర్ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.నాలుగు దశాబ్దాలుగా మీడియా రంగంలో పని చేసిన ఆయన జర్నలిస్టుల సమస్యలపై జరిగిన పలు కార్యక్రమాల్లో తమతో కలిసి పని చేశారని అన్నారు.సౌమ్యుడైన రఘు నెల రోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ, గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి గుండెపోటుతో మృతి చెందారని,రఘు మరణం తనను ఎంతగానో కలచివేసిందని మామిడి సోమయ్య దాగ్ర్భాంతి వ్యక్తం చేస్తూ,ఈ సంధర్భంగా రఘు మృతికి సంతాపం,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సెక్రటేరియట్ మహిళా ఉద్యోగినులకు బతుకమ్మ కానుకల పంపిణీ..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్17(సూర్యరేఖ)** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పర్యాటక,సాంస్కృతికశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సూచనల మేరకు యువజనాభ్యుదయ,పర్యాటక,సాంస్కృతిక శాఖల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణిప్రసాద్ ఆదేశాల ప్రకారం సచివాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులంకు సాంస్కృతికశాఖ తరఫున శాఖసెక్షన్ ఆఫీసర్ గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్ చేతుల మీదుగా బతుకమ్మ కానుకలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగాసందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా ఉద్యోగినులకు కానుకలు అందించడం ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమం మహిళల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు.కానుకలు అందుకున్న మహిళా ఉద్యోగినులందరూ హర్షం వ్యక్తం చేస్తూ,ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సాంస్కృతిక శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ ఎల్‌నినోతో నీటి సంక్షోభం పొంచి ఉంది..

రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి..

ప్రజల సహకారంతో విపత్తును ఎదుర్కొందాం..

ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

**మంచిర్యాల,అక్టోబర్17(సూర్యరేఖ)** సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని, భవిష్యత్తులో నీటి సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు.కరోనా మహమ్మారిని సమిష్టి కృషితో ఎదుర్కొన్నట్లుగానే,ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించేందుకు ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు.మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాస్త్రవేత్తల హెచ్చరికల నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచిర్యాల నియోజకవర్గంలో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని,అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని కోరారు.ముఖ్యంగా యాసంగి సాగులో నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు.ఎల్‌నినో పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

సంక్రాంతికి చీరల పంపిణీ..

మంచిర్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.దివంగత కొక్కిరాల రఘుపతిరావు



చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు అందించే చీరలను ఈసారి సంక్రాంతి పండుగకు పది రోజుల ముందే పంపిణీ చేస్తామని ప్రకటించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల కారణంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ,ప్రజలకు అందించే సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు,కార్పొరేటర్ తూముల నరేశ్, మంచిర్యాల,లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్లు రామగిరి బానేశ్,అక్కల వెంకటేశ్వర్లు,జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు పూదరి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేశ్, కార్పొరేటర్లు,సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ,సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్,ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..







తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ,సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ

**మందమర్రి,అక్టోబర్17(సూర్యరేఖ)** మందమర్రి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగను పురస్కరించుకుని మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,వాటి చుట్టూ ఆటపాటలతో సందడి చేశారు.ఈ వేడుకలకు ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ,సేవా అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జీఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ...ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం తెలంగాణ ప్రత్యేకత అని అన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ, మహిళా శక్తిని గౌరవించే గొప్ప సంప్రదాయానికి బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందన్నారు.కార్యాలయ మహిళా ఉద్యోగులంతా ఒకే కుటుంబంలా కలిసిమెలిసి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ...బతుకమ్మ పండుగ ఐక్యతకు,స్నేహభావానికి నిదర్శనమని అన్నారు. ప్రకృతికి,మానవాళికి మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ చాటిచెబుతుందని తెలిపారు.మహిళా ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్.ప్రసాద్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్,డీజీఎం (పర్సనల్)సీహెచ్ అశోక్,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి,సీనియర్ పీఓ సత్యనారాయణ, జీఎం సేఫ్టీ లక్ష్మిరఘుకుమార్,వాసవి, పద్మప్రియ, ఏజీఎం(ఎఫ్అండ్ఏ)ఆర్.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సీహెచ్ సృజనగీతిక, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ టి.జ్యోతి,లేడీస్ క్లబ్ సభ్యులు,జీఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప అవార్డు..

రాష్ట్రస్థాయిలో రెండో స్థానం కైవసం..

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్‌కు కలెక్టర్ కుమార్ దీపక్ అభినందనలు..



**బెల్లంపల్లి,అక్టోబర్17(సూర్యరేఖ)** జాతీయ ఆరోగ్య మిషన్,రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో అందజేసే కాయకల్ప అవార్డుకు బెల్లంపల్లిలోని 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఎంపికైంది.2025--26సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయిలో రెండో స్థానాన్ని సాధించింది.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్‌ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అభినందించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత,రోగులకు అందించే సౌకర్యాలు,శుచి,శుభ్రత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని కాయకల్ప అవార్డులను అందజేస్తారు.ఈ అవార్డుకు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఎంపిక కావడం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కృషికి గుర్తింపుగా నిలుస్తోంది. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం,పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో రెండో స్థానం సాధించిన ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ...ఈ అవార్డు సాధించడం ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది,ఇతర సిబ్బంది సమష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## శాంతినగర్ కాలనీలో వైభవంగా దేవీ నవరాత్రి పూజలు..



**రాజేంద్రనగర్,అక్టోబర్17(సూర్యరేఖ)** రాజేంద్రనగర్‌లోని శాంతినగర్ కాలనీలో శనివారం ఉదయం శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ పూజల్లో స్థానిక నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని,కాలనీలో శాంతి,సౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ఐక్యత,సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై.శ్రీధర్‌తో పాటు స్థానిక నాయకులుకె. నాగేష్,కె.మురళి,కె.రమేష్,కె. మహేష్,కె.శ్రీధర్,కె. ధనరాజ్, కె.శశిధర్,సుదర్శన్,కె.శ్రీశైలం,కె.అభి,పి.నరేశ్ కుమార్,సాయి,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు..

అధికారులు,సిబ్బంది పాల్గొని సందడి..



**రాజేంద్రనగర్,అక్టోబర్17 (సూర్యరేఖ)** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మను ఏర్పాటు చేసి అధికారులు,సిబ్బంది కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు కార్యాలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పాల్గొన్నవారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బొమ్మ రాములు,డిప్యూటీ తహసీల్దార్ నవత,ఎంఆర్ఐ సరిత,ఏఆర్ఐ శ్రీవాణి,సీనియర్ అసిస్టెంట్ సాయికృష్ణతో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతికాలనీలో ఇంటింటికీ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కార్యక్రమం..

అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ నాయకుల ప్రచారం..





**రాజేంద్రనగర్, అక్టోబర్17 (సూర్యరేఖ)** హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని ప్రగతికాలనీలో బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులను కలిసి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునే ప్రక్రియపై అవగాహన కల్పించారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని నాయకులు సూచించారు.కాలనీలోని ఇళ్లను సందర్శిస్తూ అర్హులైన పట్టభద్రుల వివరాలను సేకరించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు గోద పాండుయాదవ్,డివిజన్ ఎమ్మెల్సీ కన్వీనర్ నవారు మురళీధర్ రెడ్డి,కో-కన్వీనర్లు కె.శ్రీకాంత్ రెడ్డి,పి.సంతోష్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మరాజు నరసింహ,కొవ్వకుల బాబు,మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఉడుత లక్ష్మి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన విశ్వవిద్యాలయం డిప్యూటీ కంప్ట్రోలర్‌గా ఏ.చెంచు రామయ్యకు పదోన్నతి..

పోతురాజు యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం..

అభినందనలు తెలిపిన బోధనేతర సిబ్బంది



**రాజేంద్రనగర్,అక్టోబర్17(సూర్యరేఖ)** శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఏ.చెంచు రామయ్య డిప్యూటీ కంప్ట్రోలర్‌గా పదోన్నతి పొందారు.అక్టోబర్ 16న పదోన్నతి పొందిన ఆయనను విశ్వవిద్యాలయ సిబ్బంది ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు యాదయ్య మాట్లాడుతూ...వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బోధనేతర సిబ్బందికి సకాలంలో పదోన్నతులు కల్పించడంతో పాటు అవసరమైన సౌకర్యాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.ఉద్యోగుల సమస్యలపై వెంటనే స్పందిస్తూ వారి అభివృద్ధికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.భగవాన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బోధనేతర ఉద్యోగులకు అందుతున్న ప్రోత్సాహం తెలంగాణ అభివృద్ధికి,ఉద్యాన విశ్వవిద్యాలయ అభివృద్ధికి,రైతులకు అందించే సేవలకు ఎంతగానో దోహదపడుతుందని పోతురాజు యాదయ్య అన్నారు.విశ్వవిద్యాలయంలోని వివిధ సంస్థల్లో సూపరింటెండెంట్లుగా పనిచేస్తున్న వెంకటస్వామి, ముఖేష్,శ్రావణ్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న పేరిరెడ్డి,చంటి,హరికృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొని చెంచు రామయ్యకు అభినందనలు తెలిపారు.

## పాలపిట్టను పట్టుకోవడం,బంధించడం చట్టరీత్యా నేరం..

దసరా సందర్భంగా ప్రత్యేక నిఘా..అక్రమ చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు



**రాజేంద్రనగర్,అక్టోబర్17(సూర్యరేఖ):** తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను పట్టుకోవడం,బంధించడం,హింసించడం,విక్రయించడం లేదా ప్రజలకు ప్రదర్శించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ అటవీశాఖ హెచ్చరించింది.పాలపిట్ట (ఇండియన్ రోలర్-కొరాసియాస్ బెంగాలెన్సిస్) ప్రకృతిలో జీవవైవిధ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంది.పండుగ సంప్రదాయాల పేరుతో పక్షులను పట్టుకుని బంధించడం,ప్రజలకు ప్రదర్శించడం వల్ల వాటికి గాయాలు కావడంతో పాటు ప్రాణాపాయం కూడా ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.ప్రజలందరూ పక్షుల పట్ల దయ,కరుణ చూపుతూ వాటి స్వేచ్ఛను కాపాడాలని అటవీశాఖ విజ్ఞప్తి చేసింది.వన్యప్రాణుల సంరక్షణ చట్టం,1972 ప్రకారం వర్తించే నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.ఈ చట్టంలోని సెక్షన్ 51ప్రకారం నిబంధనలను ఉల్లంఘించిన వారికి శిక్షలు విధించే అవకాశం ఉందని పేర్కొంది.దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 19నుంచి 21వ తేదీ వరకు శంషాబాద్ అటవీ రేంజ్ పరిధిలోని దేవాలయాలు,పండుగ వేడుకలు జరిగే ప్రాంతాలు,స్థానిక మార్కెట్లు,ప్రజలు అధికంగా గుమిగూడే ప్రదేశాలు,ఇతర సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పెట్రోలింగ్,నిఘా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించింది.ఈ చర్యల్లో భాగంగా పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పాలపిట్టల అక్రమపట్టివేత, బంధించడం,విక్రయించడం,ప్రదర్శించడం వంటి చర్యలను అడ్డుకుంటామని తెలిపింది.ఎక్కడైనా పాలపిట్టలను అక్రమంగా పట్టుకోవడం,బంధించడం, విక్రయించడం లేదా వాటికి హాని కలిగించడం గమనిస్తే వెంటనే సంబంధిత అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరింది.పాలపిట్టను పట్టుకోవడం కాదు,స్వేచ్ఛగా ఎగరనివ్వడమే నిజమైన పక్షి సంరక్షణ అని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర పక్షి పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని శంషాబాద్ అటవీశాఖ విజ్ఞప్తి చేసింది.ఇతర వివరాలకు 9490523641సంప్రదించాలని కోరారు.

## చండీ హోమంలో ప్రత్యేక పూజలు చేసిన మేయర్ దర్శి మధుకర్

శ్రీరాంపూర్ ఓసీపీ,ఎస్ఆర్‌పీ-3గనిలో నవరాత్రి వేడుకలు..



**మంచిర్యాల,అక్టోబర్17(సూర్యరేఖ)**శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్,ఎస్ఆర్‌పీ-3గని ఆవరణలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన చండీ హోమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని గని కార్మికులు,వారి కుటుంబసభ్యులు, మంచిర్యాల ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.దుర్గామాత కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేయర్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దర్శి మధుకర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఆలయంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణలోనూ మేయర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్,ఓసీపీ ప్రాజెక్టు అధికారి సీహెచ్ వెంకటేశ్వర్లు,డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేశ్, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేశ్,ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు పుదరి తిరుపతి,అలాగే వీరితో పాటు ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు శీలం చిన్నయ్య,పిట్ సెక్రటరీలు రిక్కల గోపాల్‌రెడ్డి,జగన్, ఐఎన్‌టీయూసీ నాయకులు మనోజ్,శ్రీనివాస్,రౌతు సత్యనారాయణ,బత్తుల సుధాకర్,పులి రాజయ్య, ఆలయ కమిటీ సభ్యులు,గని అధికారులు, ఉద్యోగులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

## కాటేదాన్ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహాలక్ష్మీదేవి అలంకారం..

మహాలక్ష్మి అవతారంలో కనువిందు చేసిన అమ్మవారు..

భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన





**రాజేంద్రనగర్,అక్టోబర్17 (సూర్యరేఖ)**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాటేదాన్‌లోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శనివారం శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబాల్లో సిరిసంపదలు,శాంతి సమృద్ధులు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు సోమ శ్రీనివాస్ గుప్తా,ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ సురేష్ గుప్తా,కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా,దేవాలయ మాజీ అధ్యక్షుడు అర్థం లక్ష్మయ్య గుప్తా,ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగ ప్రభాకర్ గుప్తా,వీరబొమ్మ లింగయ్య గుప్తా,సంఘం అధ్యక్షుడు చెవ్వ రవీందర్ గుప్తా,పొదుపు సంఘం అధ్యక్షుడు సరాబు అనంతం గుప్తా,కలకొండ రామలింగయ్య గుప్తా,కుంచకూరి పుల్లయ్య గుప్తా,సోమ అశోక్ గుప్తా,గుడిపల్లి శేఖర్ గుప్తా,పోలిశెట్టి ఉపేందర్ గుప్తా,గంగోల నర్సింహా గుప్తా,నేలంటి నర్సింహా గుప్తా,మాడిశెట్టి రమేష్,ఓరుగంటి మల్లేష్ గుప్తా,వనమాల సురేష్ గుప్తా,సంపత్ కుమార్ గుప్తా,చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా,గంగోల వెంకటేష్ గుప్తా,గుడిపల్లి రవీందర్ గుప్తా,వలకొండ విజయకుమార్ గుప్తా,యల్లా బాలరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన

**ఎల్లంపేట్ మున్సిపల్ చైర్‌పర్సన్**

**మహిళలకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచన**



**మేడ్చల్,అక్టోబర్17(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు,ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకునేలా ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపడుతున్నారు.ఇందులో భాగంగా ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్,రాజబొల్లారం ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకల కోసం చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రదేశాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయం,విద్యుత్ దీపాల ఏర్పాటు, పండుగ ప్రాంగణాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున వారికి,స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పండుగ జరిగే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు,ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ప్రకృతి ఆరాధనకు,మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని లావుడ్యా శ్రీదేవి రమేష్ నాయక్ పేర్కొన్నారు.మహిళలు భక్తిశ్రద్ధలతో, సంతోషంగా బతుకమ్మ వేడుకలను జరుపుకునేలా ఎల్లంపేట్ మున్సిపాలిటీ తరఫున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మున్సిపల్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌నగర్‌లో మహాచండీ హోమంలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి

**అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థన**



ఉప్పల్,అక్టోబర్17(సూర్యరేఖ) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని భారత్‌నగర్‌లో టీమ్-1లిటిల్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద నిర్వహించిన మహాచండీ హోమంలో రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కరువు కాటకాలు లేకుండా సమృద్ధిగా వర్షాలు కురిసి,పంటలు పుష్కలంగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని,ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రవి,బొట్టు టింకు,నక్కశివ, రాము,రాజేష్ యాదవ్,భువనేష్ యాదవ్,జశ్వంత్ యాదవ్,హరీష్ యాదవ్, మహేష్ యాదవ్,ప్రాణేష్ యాదవ్,దినేష్,నందీశ్వర్,సన్నీ, ప్రణయ్,అభిషేక్, పండు,శివ,భాను,లడ్డూ,సందీప్, జి. మణి,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన, నాగరాజు

**అభినందించిన కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొట్రు అర్జున్ రావు**



**ఖమ్మం,అక్టోబర్16(సూర్యరేఖ)**కల్లూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నాగరాజుని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాల తో సన్మానించడం జరిగింది.తదుపరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొట్రు అర్జున్ రావు,కుమారుడు చక్రి ఈ మండలంలో గల గ్రామాలు మరియు సంస్యాత్మకమైన ప్రదేశాల గురించి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎర్రబోయినపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ఏగుపాటి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగట్ల పుల్లయ్య,పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వెంకటాపూర్‌లో బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి..

**మహిళలకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాల కల్పన..**



**మందమర్రి,అక్టోబర్17(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు వెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.గ్రామంలో బతుకమ్మ వేడుకలు,నిమజ్జన కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు సర్పంచ్ సెగ్గం వెంకటేశ్ శనివారం తెలిపారు.మహిళలు బతుకమ్మలు ఆడుకునేలా గ్రామంలోని ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని,బతుకమ్మల నిమజ్జనం కోసం ఊర చెరువు కాలువ వద్ద ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.పండుగ సందర్భంగా మహిళలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.మహిళలంతా సంప్రదాయబద్ధంగా, సంతోషంగా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుద్దుల రాజేశ్వరి నరేందర్,వార్డు సభ్యులు శీలం వెంకటమ్మ,వేల్పుల మహేశ్వరి,మాసు సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి నామస్మరణతో మార్మోగిన నవరాత్రి వేడుకలు..



**సికింద్రాబాద్,అక్టోబర్17(సూర్యరేఖ)** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని సాయిగాయత్రి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి,ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.చింతకింది మల్లేష్, చింతకింది సాయికిరణ్,సాయిశరణ్, గంగపుత్ర సాయి,నేత,ఒగ్గు శ్రీధర్,వినోద్,సాయికాంత్,గణేష్, వైషు,శ్రీనివాస్ రావు,రాకేష్,అక్షిత్,అశోక్,మంద ఈశ్వర్,స్వర్గం బాబురావు,కర్నాటి ఆనంద్ కుమార్, గబ్బెట రాజు,వల్లపు కృష్ణమూర్తి,తౌటం సతీష్, తిరుమల రవి,దిండిగల్ శ్రీకాంత్,తిరుమల సంతోష్, వల్లపు మురళి,తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న కుటుంబానికి పేరం రాజశేఖర్ చేయూత..

**దసరా వేళ నిత్యావసరాలు,దుస్తులు,ఆర్థిక సాయం అందజేత..**



**మందమర్రి,అక్టోబర్17 (సూర్యరేఖ)** ప్రమాదంతో మంచానికే పరిమితమైన వ్యక్తి కుటుంబానికి సామాజిక కార్యకర్త పేరం రాజశేఖర్ అండగా నిలిచారు. పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన సునర్కర్ మల్లేష్ ప్రమాదవశాత్తు వెన్నెముకకు గాయమై జీవనోపాధికి దూరమై ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన,దసరా పండుగ సందర్భంగా కుటుంబానికి సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్న పేరం రాజశేఖర్ తన బృందంతో మల్లేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.దాతల సహకారంతో నిత్యావసర సరుకులు,నూతన దుస్తులతో పాటు నగదును అందజేసి పండుగను సంతోషంగా జరుపుకునేం దుకు తోడ్పాటునందించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ. ..అనుకోని ప్రమాదం ఓ కుటుంబాన్ని ఆర్థిక,సామాజిక ఇబ్బందుల్లోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కుటుంబాలను ఆదుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.దాతలు, సేవాభావం కలిగిన వారు ముందుకొచ్చి తమకు తోచిన సహాయం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంతపురి సునీల్‌కుమార్,ముద్దం పద్మారావు,వినోద్,ఎండీ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్లో అక్రమంగా నిల్వ ఉంచిన గోదాముపై దాడి..

**20లక్షల విలువైన బాణాసంచా స్వాధీనం,ఇద్దరి నిర్బంధం..**



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్17 (సూర్యరేఖ)** ఎలాంటి అనుమతులు లేకుండా,నివాస ప్రాంతంలోని ఒక గోదాములో అక్రమంగా భారీ ఎత్తున నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు (బాణాసంచా)స్థావరంపై కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ (గోల్కొండ జోన్)మరియు గోషామహల్ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు, గోల్కొండ టాస్క్ ఫోర్స్ బృందం,గోషామహల్ పోలీసులు సదరు గోదాముపై దాడి చేసి,నిందితులను అదుపులోకి తీసుకుని,భారీ ఎత్తున ఉన్న పటాకులను సీజ్ చేశారు.వీరి వద్ద నుండి 20లక్షల విలువైన 569కార్టన్లు బాణాసంచా స్వాధీనం..కేసు వివరాలు.ముఖ్య నిందితుడు రాహుల్ సింగ్ అలియాస్ భీమ్ సింగ్ సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా గోషామహల్,చుడీబజార్ ప్రాంతంలోని ఇంటి గోదాములో భారీ ఎత్తున ప్రమాదకరమైన బాణాసంచాను నిల్వ చేశాడు.నివాస ప్రాంతాలలో ముందస్తు భద్రతా చర్యలు లేకుండా పటాకులు నిల్వ చేయడం వల్ల ఏదైనా అవాంఛనీయ ప్రమాదం సంభవిస్తే ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిసి కూడా ఈ చట్టవ్యతిరేక చర్యకు పాల్పడ్డాడు.అరెస్టయిన నిందితుల వివరాలు రాహుల్ సింగ్ 32,వృత్తి జై దుర్గా ట్రేడర్స్,నివాసం..బేగంబజార్,ఫిష్ మార్కెట్.పర్వీన్ సింగ్ 23,వృత్తి 'జై అంబికా ట్రేడర్స్ వర్కర్ లను అదుపులో తీసుకొన్నారు.ఈ దాడిలో కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ అడిషనల్ డిసిపి పర్యవేక్షణలో,టాస్క్ ఫోర్స్ గోల్కొండ జోన్ ఇన్ స్పెక్టర్ ఎం. మహేష్,గోషామహల్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ బి.శ్రవణ్ కుమార్ మార్గదర్శకత్వంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఎన్.నవీన్,గోషామహల్ ఎస్ఐ మహిపా,వారి సిబ్బంది పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం..

**అన్నదాత గడ్డం కార్తీక్ రెడ్డి**

**ముఖ్యఅతిథులుగా హాజరైన ఆవుల రాజిరెడ్డి**



**శివంపేట్,అక్టోబర్17(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని గోమారం గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గడ్డం కార్తీక్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా అన్నదాత గడ్డం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డితో పాటుగా గ్రామసర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు,ఉపసర్పంచ్ శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు మాధవరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, నవీన్ గుప్త,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామయువకులు,మహిళలు,గ్రామ ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండోసారి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కుండ భానుచందర్ ఎన్నిక..

**తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు**



**మేడ్చల్,అక్టోబర్17(సూర్యరేఖ)** గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కుండ భానుచందర్ రెండోసారి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తనకు మరోసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి రెండోసారి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్,మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చెన్నయ్య,టీపీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మురళీ,మేడ్చల్ ఏబ్లాక్ మాజీ అధ్యక్షుడు పానుగంటి మహేష్,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు.గుండ్లపోచంపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ఎస్సీ సెల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలాషులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా అందరి సహకారం,ఆశీస్సులు తనకు ఉండాలని కుండ భానుచందర్ కోరారు.

## మేడ్చల్‌లో వైభవంగా బతుకమ్మ ఉత్సవాలు:

ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు



**మేడ్చల్,అక్టోబర్17(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ఉత్సవాలు మేడ్చల్ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆర్‌ఆర్ ఫౌండేషన్ అధినేత రామన్నగారి రాఘవేంద్రగౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా,ఆటపాటలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేలా ఫౌండేషన్ తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.మహిళల కోసం ప్రత్యేకంగా డీజే బాక్సులు,విద్యుత్ దీపాల అలంకరణ మరియు సౌకర్యాలను కల్పించారు.ఈ సందర్భంగా ఆర్‌ఆర్ ఫౌండేషన్ అధినేత రామన్నగారి రాఘవేంద్రగౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మేడ్చల్ పట్టణంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మన సంస్కృతిని కాపాడుకుంటూ, మహిళలందరూ ఒకే చోట చేరి ఉల్లాసంగా గడపడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ఈ ఉత్సవాల్లో పట్టణానికి చెందిన వందలాది మంది మహిళలు, యువతులు రంగురంగుల బతుకమ్మలతో పాల్గొని, సాంప్రదాయ నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీఐ అంజిరెడ్డి,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,కటిక వినయ్,ఫౌండేషన్ ప్రతినిధులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ ధ్వజస్థంభం ప్రతిష్టకు విరాళం...

తాజా మాజీ జెడ్పీటీసీ ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా...



**శివంపేట,అక్టోబర్18(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట గ్రామశీలో ప్రముఖ పురాతన పుణ్యక్షేత్రం కోదండ రామాలయ గుడికి ధ్వజస్థంభం ఏర్పాటుకు ప్రముఖ సంఘసేవకులు శివంపేట తాజా మాజీ జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా రూ.50వేలు తన సొంత నిదుల నుండి పూజారి శాస్త్రుల రాజశేఖర్ శర్మ కు అందచేయడం జరిగింది.ధ్వజస్థంభం ఏర్పాటు రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేస్తానని తెలియజేయ డమైనది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,వార్డు సభ్యులు ముయడ్డి ముత్యాలు,కొవ్వూరి యాదగిరి,గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు బాసంపల్లి పోచగౌడ్ మగ్దుంపూర్ సర్పంచ్ సోము అశోక్,పిఎంజి యువసేన సభ్యులు కొత్తపేట శ్రీనివాస్ గౌడ్,సోముసాని రేవంత్,పత్రాల త్రినేష్ గౌడ్,కల్లూరి రాజు,బాలాపురం సురేష్,సాదక్ క్యాసని వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన త్రిష దామోదర్



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్17(సూర్యరేఖ)** అందోల్ నియోజకవర్గం ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిషదామోదర్ రాజనర్సింహ సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రంగురంగుల పూలతో బతుకమ్మ ఆటలు,పాటలు కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని మంత్రి తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని,ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలనీ బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో సంతోషాలు సిరి సంపదలు ఉండాలని త్రిషదామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.

# మేడ్చల్ సర్కిల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్





డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

బాక్స్ డ్రెయిన్,జంక్షన్ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష..

**మేడ్చల్,అక్టోబర్17(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ పరిధిలో చేపట్టనున్న పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను శనివారం ఉదయం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రతిపాదిత,కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు.

**బస్‌స్టాప్ వద్ద బాక్స్ డ్రెయిన్ పరిశీలన..**

మేడ్చల్ బస్‌స్టాప్ వద్ద నీరు నిలిచిపోతున్న సమస్యను పరిష్కరించేందుకు ప్రతిపాదించిన బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్యలకు గల కారణాలను గుర్తించి,నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**శివాజీ విగ్రహం జంక్షన్ అభివృద్ధి..**

అనంతరం శివాజీ విగ్రహం జంక్షన్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి,పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.కేఎల్‌ఆర్ పార్కు అభివృద్ధికి పరిశీలన మేడ్చల్‌లో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన కేఎల్‌ఆర్ పార్కును సందర్శించి,అక్కడి పరిస్థితులను పరిశీలించారు.పార్కు అభివృద్ధికి అవసరమైన పనులపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా గుర్తించిన డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంతో పాటు,ప్రతిపాదిత మౌలిక సదుపాయాల పనులపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి..

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వ ప్రోత్సాహం..

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్

ఇందిరమ్మ మైనార్టీ మహిళా పథకం కింద కుట్టుమిషన్ల పంపిణీ..







**మరిపెడ,అక్టోబర్17 (సూర్యరేఖ)** మైనార్టీ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మైనార్టీ మహిళా పథకం కింద మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు.కుట్టుమిషన్లను వినియోగించుకొని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.మహిళల సంక్షేమం,అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.మహిళలు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని,ప్రభుత్వ పథకాల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్‌రెడ్డి,మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోతు రవి నాయక్,వార్డు కౌన్సిలర్లు పానుగోత్ రాములు,మెరుగు రాము,ఇస్లావత్ తిరుపతి,కాంతమ్మ కరణ్ సింగ్,గుగులోత్ నీలా లచ్చిరాం,లూనావత్ జియో రమేష్,కో ఆప్షన్ సభ్యులు అజీజ్,సలీమా తాజుద్దీన్,మైనార్టీ జిల్లా నాయకులు అఫ్జల్,సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా జవాజి శ్రీధర్ రెడ్డి

రైతుల సంక్షేమం,పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: జవాజి శ్రీధర్ రెడ్డి




**నాచారం,అక్టోబర్17(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ నాచారం డివిజన్ నాయకుడు జవాజి శ్రీధర్ రెడ్డి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర,పార్లమెంట్, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ్‌చందర్ రావు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి,ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్‌లకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా నాచారం బీజేపీ సీనియర్ నాయకుడు, జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జవాజి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...రైతుల సంక్షేమం కోసం,పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.బీజేపీ సిద్ధాంతాలను,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## నూతన బతుకమ్మకుంటకు నామకరణం చేసిన పెద్దరెడ్డిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం..

సర్పంచ్ అనుసుజ లింగయ్య



**అందోల్ ప్రతినిధి,అక్టోబర్17(సూర్యరేఖ)** పెద్దరెడ్డిపేట గ్రామంలో ఇప్పటివరకు సంగమేశ్వర కుంటలో బతుకమ్మలు ఎప్పుడు గ్రామ మహిళలు బతుకమ్మలు అకుంటలో బతుకమ్మలు విడిచేవారు. వర్షాకాలం లేకపోవడం వల్ల ఈ కుంటలో నీళ్లు లేకుండా ఎండిపోయింది.సంగమేశ్వర కుంటకు ఆనుకొని ఉన్న కాల్ స్థానంలో ఒక పెద్దగా బతుకమ్మలు విడవడానికి గుంత తీసి నీళ్లు నింపడం జరిగిందని సర్పంచ్ కుమ్మరి అనసూయ లింగయ్య తెలిపారు.ఈ కుంటకి బతుకమ్మ కుంట అని గ్రామపంచాయతీ పాలకవర్గం నామకరణం చేయడం జరిగిందని తెలిపారు.వచ్చే సంవత్సరంలోపు దీన్ని సుందరంగా మెట్లతో తీర్చిదిద్దుదామని ఆయన అన్నారు.ఈ కుంటలో నీళ్లు లేకపోతే ప్రత్యేకంగా ఎప్పుడు నీళ్లు ఉండేనా ఒక బోరు వేయిస్తానని ఆయన అన్నారు.ప్రజల అవసరాల కోసం ఎంతైనా కృషి చేస్తానని పాలకవర్గం నిర్ణయించినందుకు పాలకవర్గానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు సర్పంచ్ అనసూయ తెలిపారు.

# సూపర్ ఎల్‌నినోపై ఆందోళన వద్దు..రబీ సాగుకు ముందస్తు ప్రణాళికే కీలకం



నీటి పొదుపు,నేలలో తేమ సంరక్షణతో పంట నష్టాల నివారణకు అవకాశం

రైతులకు శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించిన పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థి సి.లోకేశ్



**రాజేంద్రనగర్,అక్టోబర్17(సూర్యరేఖ):** ఎల్‌నినో పరిస్థితులు ఉష్ణోగ్రతలు,వాతావరణ సరళిపై ప్రభావం చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణ రబీ రైతులు ముందస్తు ప్రణాళికతో సాగుకు సిద్ధం కావాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీ.జె.టి.ఎ.యు)కు చెందిన అగ్రానమీ విభాగం పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థి సి.లోకేశ్ సూచించారు.రైతులు ఆందోళన చెందకుండా అందుబాటులో ఉన్న సాగునీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం,నేలలో తేమను కాపాడుకోవడం,నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడంపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.స్థానిక వాతావరణ సూచనలు,వ్యవసాయ శాఖ సలహాల ఆధారంగా సాగు నిర్ణయాలు తీసుకోవడం ద్వారా పంట నష్టాల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.రబీ పంటలు సాగు చేసే ముందు పొలంలోని నేల స్వభావం,నేలలో తేమ,సాగునీటి లభ్యతను పరిశీలించాలని సూచించారు.అనువైన ప్రాంతాల్లో స్వల్పకాలిక శనగ,పెసర,నువ్వుల వంటి పంటలను స్థానిక వ్యవసాయ శాఖ సిఫారసుల మేరకు సాగు చేయాలని తెలిపారు.నేలలో తేమను కాపాడేందుకు పంట అవశేషాలతో నేలను కప్పడం,కలుపును సకాలంలో నివారించడం,అంతరకృషి చేపట్టడం వంటి పద్ధతులను అనుసరించాలని సూచించారు.శనగలో పూత,కాయ ఏర్పడే దశల్లో,ఇతర పప్పుధాన్యాల్లో పూత,కాయ అభివృద్ధి దశల్లో,తృణధాన్యాల్లో పూత,గింజ నిండే దశల్లో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.అవసరం లేనప్పుడు నీటిని వినియోగించకుండా పొదుపు చర్యలు పాటించాలని తెలిపారు.భూసార పరీక్షల ఆధారంగా పంటకు అవసరమైన ఎరువులను సిఫారసు చేసిన మోతాదులో,సరైన సమయంలో వినియోగించాలని,ముఖ్యంగా నత్రజని ఎరువులను అధికంగా వాడకూడదని సూచించారు.అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పరిస్థితుల్లో వాతావరణ సూచనలను గమనిస్తూ పంటలకు అవసరమైన తేమ అందేలా చూడాలని,తీవ్రమైన ఎండ సమయంలో వ్యవసాయ పనులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో చేపట్టాలని తెలిపారు.పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ చీడపీడలను ప్రారంభ దశలోనే గుర్తించాలని,సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అనుసరించి అవసరమైనప్పుడు మాత్రమే సిఫారసు చేసిన మోతాదులో పురుగుమందులు,తెగుళ్ల నివారణ మందులను వినియోగించాలని సూచించారు.విత్తనాలు వేయడం,నీరు పెట్టడం,ఎరువులు వేయడం వంటి వ్యవసాయ పనులకు ముందు భారత వాతావరణ శాఖ (ఐఎండీ),ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీ.జె.టి.ఎ.యు),స్థానిక వ్యవసాయ శాఖ సూచనలను పరిశీలించాలని పేర్కొన్నారు.ప్రతి నీటి చుక్క విలువైనదని,అందుబాటులో ఉన్న నీటికి అనుగుణంగా రబీ పంటలను ప్రణాళిక చేసుకోవాలని సి.లోకేశ్ సూచించారు.నేలలో తేమను కాపాడుతూ పంటల కీలక దశల్లో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పంట నష్టాల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని,ముందస్తు ప్రణాళిక,శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు రైతుల ఆదాయాన్ని కాపాడటానికి తోడ్పడతాయని తెలిపారు.

## మేడ్చల్ డిపోలో ఘనంగా కార్మిక సంఘం విజయోత్సవ సంబరాలు..

గౌరవ అధ్యక్షుడిగా గౌరారం జగన్ గౌడ్,డిపో కార్యదర్శిగా శ్రీనివాస్ విజయం





**మేడ్చల్,అక్టోబర్17(సూర్యరేఖ)** మేడ్చల్ డిపోలో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా గౌరారం జగన్ గౌడ్,డిపో కార్యదర్శిగా శ్రీనివాస్ విజయం సాధించారు.ఈ సందర్భంగా మేడ్చల్ డిపో వద్ద కార్మికులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఎన్నికల్లో విజయం సాధించిన గౌరారం జగన్ గౌడ్,శ్రీనివాస్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,ఎల్లంపేట్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్,బీజేపీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్,భారతీయ జనతా యువమోర్చా జిల్లా మాజీ కార్యదర్శి రాఘవ రెడ్డి, డివిజన్ బీజేపీ కార్యదర్శి బండి విష్ణుగౌడ్,బీజేపీ నాయకులు వంశీరెడ్డి,సత్యనారాయణరెడ్డి, సుధాకర్ గౌడ్,రాజేష్,బాల్ రెడ్డి,గోపు నాగరాజ్,ఈశ్వర్,బాబు రాజ్,గౌలికర్ మహేష్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిభావం..ఐక్యతకు ప్రతీకగా అన్న సమారాధన

వనదుర్గ అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్న

మాజీ విప్ నల్లాల ఓదెలు,మున్సిపల్ కమిషనర్ రాజలింగు





**మందమర్రి,అక్టోబర్17(సూర్యరేఖ)** భక్తిభావాన్ని చాటుతూ..ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ మందమర్రి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఏరియాలో నిర్వహించిన వనదుర్గ అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమం వైభవంగా జరిగింది.శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో గత 22 ఏళ్లుగా కొనసాగుతున్న దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ విప్,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అతిథులను శాలువాలతో సత్కరించారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న కమిటీ సభ్యులను సైతం శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ...ప్రజలందరూ ఐకమత్యంతో, సోదరభావంతో కలిసిమెలిసి ఉండేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక,సామాజిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.భక్తితో పాటు మానవ సంబంధాలను బలోపేతం చేసే అన్న సమారాధన వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన దాతలు,కమిటీ సభ్యులు,భక్తులు, ఇతరులకు నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన బతుకమ్మకుంటకు నామకరణం చేసిన పెద్దరెడ్డిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం..

సర్పంచ్ అనుసుజ లింగయ్య




**అందోల్ ప్రతినిధి,అక్టోబర్17(సూర్యరేఖ)** పెద్దరెడ్డిపేట గ్రామంలో ఇప్పటివరకు సంగమేశ్వర కుంటలో బతుకమ్మలు ఎప్పుడు గ్రామ మహిళలు బతుకమ్మలు అకుంటలో బతుకమ్మలు విడిచేవారు. వర్షాకాలం లేకపోవడం వల్ల ఈ కుంటలో నీళ్లు లేకుండా ఎండిపోయింది. సంగమేశ్వర కుంటకు ఆనుకొని ఉన్న కాల్ స్థానంలో ఒక పెద్దగా బతుకమ్మలు విడవడానికి గుంత తీసి నీళ్లు నింపడం జరిగిందని సర్పంచ్ కుమ్మరి అనసూయ లింగయ్య తెలిపారు.ఈ కుంటకి బతుకమ్మ కుంట అని గ్రామపంచాయతీ పాలకవర్గం నామకరణం చేయడం జరిగిందని తెలిపారు.వచ్చే సంవత్సరంలోపు దీన్ని సుందరంగా మెట్లతో తీర్చిదిద్దుదామని ఆయన అన్నారు.ఈ కుంటలో నీళ్లు లేకపోతే ప్రత్యేకంగా ఎప్పుడు నీళ్లు ఉండేనా ఒక బోరు వేయిస్తానని ఆయన అన్నారు.ప్రజల అవసరాల కోసం ఎంతైనా కృషి చేస్తానని పాలకవర్గం నిర్ణయించినందుకు పాలకవర్గానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు సర్పంచ్ అనసూయ తెలిపారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ..

మహిళా కమిషన్ సభ్యురాలు ఏ.సదాలక్ష్మి

ఉప్పరపల్లిలో పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు..





**రాజేంద్రనగర్,అక్టోబర్17()** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి మారుతి ఎంక్లేవ్ కాలనీలో పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.శనివారం మారుతి ఎంక్లేవ్ కాలనీలోని పరంపర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఏ.సదాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ మహిళలు బతుకమ్మ ఆట పాటలతో ఉర్రూతలూగించారు. అనంతరం సదాలక్ష్మి మాట్లాడుతూ. ..తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీక అని అన్నారు.తెలంగాణ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పరంపర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేకల వనితారెడ్డి, లలిత,అరుంధతి,సంగీత,లక్ష్మి, బాల కామేశ్వరి,హారీష,విజయ,లతారాణి, తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మకు చిర్రకుంటలో ఘనంగా ఏర్పాట్లు..

బతుకమ్మ ఘాట్ శుభ్రపరిచి నిమజ్జనానికి సర్వం సిద్ధం..

**మందమర్రి,అక్టోబర్17(సూర్యరేఖ)**



తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామస్తులంతా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని చిర్రకుంట గ్రామ సర్పంచ్ రామటెంకి శ్రీలత తిరుపతి కోరారు. శనివారం గ్రామంలో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని ఊరి చెరువు వద్ద ఉన్న బతుకమ్మ ఘాట్‌ను నిమజ్జనానికి అనువుగా సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా మహిళలు,గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ఘాట్ పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, ప్రదేశాన్ని చదును చేసి శుభ్రపరిచినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.పండుగకు వచ్చే మహిళలు సౌకర్యవంతంగా బతుకమ్మలను నిమజ్జనం చేసుకునేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా, సంతోషంగా జరుపుకోవాలని సర్పంచ్ శ్రీలత తిరుపతి ఆకాంక్షించారు.

## సుద్దబండ తండాలో తెలంగాణ రక్షణ సేనలో చేరిన తండావాసులు

కవిత అక్క నాయకత్వంలో అధికారంలోకి వస్తే పాంచజన్యం ద్వారా సంక్షేమ పథకాల అమలు



**దామరగిద్ద,అక్టోబర్ 17 (సూర్యరేఖ):** నారాయణపేట నియోజకవర్గంలోని దామరగిద్ద మండల పరిధిలోని సుద్దబండ తండాలో పలువురు తండావాసులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. కవిత అక్క నాయకత్వంలో ఏర్పాటు చేసిన ఈ పార్టీ అధికారంలోకి వస్తే పాంచజన్యం సంకల్పం ద్వారా ఉచిత విద్య,ఉచిత వైద్యం,ఉపాధి, ఉద్యోగాల కల్పన,రైతు సంక్షేమం,సామాజిక న్యాయం వంటి లక్ష్యాలతో ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలను అమలు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు .తెలంగాణ రక్షణ సేన పార్టీని నారాయణపేట నియోజకవర్గంతో పాటు జిల్లా స్థాయిలో బలోపేతం చేసి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీని అభివృద్ధి చేస్తూ,ప్రజలకు అండగా నిలుస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి,అషన్‌పల్లి నారాయణరెడ్డి,పల్లెబండ నర్సింహులు,నర్సాపూర్ లాలప్ప,నర్సాపూర్ కుర్మయ్య గౌడ్,చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా గుజ్జ సత్యంకు అవకాశం కల్పించాలి..

సోమాజిగూడ బీసీ జేఏసీ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం..



**హైదరాబాద్,అక్టోబర్17(సూర్యరేఖ)** బీసీ హక్కుల సాధన,చేనేత కార్మికుల సంక్షేమం, విద్యా,వైద్య రంగాల్లో గుజ్జ సత్యం చేస్తున్న సేవలను గుర్తించి,తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ఆయనకు అవకాశం కల్పించాలని వివిధ బీసీ సంఘాల నాయకులు,సామాజిక సంస్థల ప్రతినిధులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమాజిగూడలో నిర్వహించిన బీసీ జేఏసీ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గుజ్జ సత్యం అభ్యర్థిత్వాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ వర్గాల అభ్యున్నతికి,చేనేత కార్మికుల సంక్షేమానికి,సామాజిక న్యాయం సాధనకు కృషి చేస్తున్న గుజ్జ సత్యంకు శాసనమండలిలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా బీసీల సమస్యలను మరింత సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని సమావేశంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.ఆయన సేవలను గుర్తించి గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు వీజీఆర్ నారగోని,సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చామకూర రాజు,తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం కోశాధికారి బొమ్మ రఘురాంనేత, బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు దుంద్రా కుమారస్వామి,జాతీయ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మేకల పరశురాములు,చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు చిక్కా దేవదాసు, పద్మశాలి సంఘం నాయకులు జెల్లా నరేందర్,నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుర్రం రాఘవేందర్,సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల వీరన్న,జాతీయ బీసీ సంఘం మహిళా విభాగం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్,పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు దుస్సా యాదగిరి పాల్గొన్నారు.అలాగే ఖమ్మం జిల్లా నాయకులు వెంకటరామయ్,బద్రి,మాధవరావు, రాజుతో పాటు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని గుజ్జ సత్యంకు తమ మద్దతు ప్రకటించారు.ఆయనకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గయార్వీ షరీఫ్ దావత్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

సర్వర్ ఆధ్వర్యంలో ఘనంగా గయార్వీ షరీఫ్ దావత్..

పాల్గొన్న బీఆర్ఎస్ సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్



**రాజేంద్రనగర్,అక్టోబర్ 17 (సూర్యరేఖ):** మహమూద్ నగర్--సులేమాన్ నగర్ డివిజన్‌లో సర్వర్ ఆధ్వర్యంలో పవిత్ర గయార్వీ షరీఫ్ దావత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,స్థానికులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.గయార్వీ షరీఫ్ సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అల్లాహ్ తఆలా కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని,ప్రజలందరికీ సుఖసంతోషాలు,ఆరోగ్యం,శాంతి,సమృద్ధి ప్రసాదించాలని ప్రార్థించారు. సమాజంలో ఐక్యత,సోదరభావం,పరస్పర సహకారం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిఫ్,జీషాన్,అఫ్జల్,అష్రఫ్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా,భక్తిపూర్వక వాతావరణంలో కొనసాగింది.

## మారథాన్‌లో సత్తా చాటిన మందమర్రి రన్నర్స్..

21.1కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌ను 2గంటల28 నిమిషాల్లో పూర్తి చేసిన గుడికందుల రమేష్




**మందమర్రి,అక్టోబర్17(సూర్యరేఖ)** మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ..యువతను ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా శనివారం వరంగల్‌లో నిర్వహించిన ట్రైసిటీ మారథాన్‌లో మందమర్రి రన్నర్స్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరుగుతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే సందేశాన్ని తమ భాగస్వామ్యం ద్వారా చాటిచెప్పారు.ఈ మారథాన్‌లో మంచిర్యాల జిల్లా నుంచి సుమారు30 మంది రన్నర్లు పాల్గొనగా,మందమర్రి రన్నర్స్ సభ్యుడు గుడికందుల రమేష్ 21.1 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌ను 2గంటల 28నిమిషాల్లో పూర్తి చేసి ప్రత్యేకంగా నిలిచారు.అదే విధంగా మందమర్రికి చెందిన రన్నర్స్ సభ్యులు జక్కుల ప్రసాద్,వేణు10 కిలోమీటర్ల పరుగులో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.మారథాన్ కేవలం పరుగు పోటీ మాత్రమే కాకుండా సమాజానికి ఆరోగ్యకరమైన సందేశాన్ని అందించే వేదికగా నిలిచింది. నిత్యం వ్యాయామం చేయడం,పరుగును దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని,యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఈ కార్యక్రమం పిలుపునిచ్చింది.మారథాన్‌లో పాల్గొని మందమర్రి ప్రాంతానికి గుర్తింపు తెచ్చిన రన్నర్స్‌ను పలువురు అభినందించారు.ఇలాంటి కార్యక్రమాల్లో యువత మరింతగా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## సీతానగరంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి గాజుల అర్చన..

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహిళలు,భక్తులు

గ్రామం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారికి ప్రార్థనలు..



**మెదక్ జిల్లా,పాపన్నపేట,అక్టోబర్17 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం సీతానగరం గ్రామంలో శనివారం అమ్మవారి గాజుల అర్చన కార్యక్రమాన్ని పాపగారి మల్లేష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,గాజులు సమర్పిస్తూ భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని,గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో కళకళలాడాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థించారు.అమ్మవారి గాజుల అర్చన సందర్భంగా మహిళలు భక్తితో పూజల్లో పాల్గొని గాజులను సమర్పించారు.అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులంతా కలిసికట్టుగా పాల్గొనడంతో పూజా కార్యక్రమం భక్తిపారవశ్యంతో సాగింది.అమ్మవారి దీవెనలతో గ్రామ ప్రజలకు మంచి జరగాలని,ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, యువకులు,గ్రామ పెద్దలు,పలువురు ప్రముఖులు,భక్తులు పాల్గొని అమ్మవారి పూజలను విజయవంతం చేశారు.

## దుర్గామాత ఆలయంలో జీఎం ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో హోమయాగాలు

కార్మికుల శ్రమతో కేకేఓసీలో రికార్డు స్థాయి బొగ్గు ఉత్పత్తి..

జిఎం ఎన్.రాధాకృష్ణ



**మందమర్రి,అక్టోబర్17(సూర్యరేఖ)** సింగరేణి కేకేఓసీలో కార్మికుల కృషితో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి రికార్డు స్థాయిలో కొనసాగుతోందని ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ అన్నారు.కార్మికుల శ్రమ,అంకితభావమే సంస్థ ప్రగతికి ప్రధాన బలమని పేర్కొన్నారు.విజయదశమి,బతుకమ్మ పండుగలను పురస్కరించుకుని శుక్రవారం మందమర్రి కేకేఓసీలోని దుర్గామాత ఆలయంలో ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,హోమయాగాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ...కేకేఓసీలో బొగ్గు ఉత్పత్తితో పాటు ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపులోనూ 102శాతం ప్రగతి సాధించినట్లు తెలిపారు.ఏరియాలోని గనుల్లో ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్న కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు బతుకమ్మ,విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్మికులు,వారి కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతను ప్రార్థించారు.ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలు,హోమయాగాల్లో సింగరేణి అధికారులు, కార్మికులు,భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి,సీఎంవో అధ్యక్షుడు ఎస్.రమేష్‌తో పాటు పలువురు అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జనానికి పొన్నారం చెరువులో ప్రత్యేక ఏర్పాట్లు..

మహిళలకు ఇబ్బందులు కలగకుండా లైటింగ్ సదుపాయం..

సర్పంచ్ పెంచాల మధు



**మందమర్రి,అక్టోబర్17 (సూర్యరేఖ)**తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు పొన్నారం గ్రామంలో గ్రామ సర్పంచ్ పెంచాల మధు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని ఊర చెరువులో బతుకమ్మ నిమజ్జనం కోసం ఘాట్‌ను సిద్ధం చేశారు.బతుకమ్మ నిమజ్జన సమయంలో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చెరువు కట్టతో పాటు బతుకమ్మలు ఆడే ప్రదేశంలోనూ లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు.ముఖ్యంగా సాయంత్రం వేళల్లో నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకున్నారు.పండుగ సందర్భంగా గ్రామ మహిళలు,ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని,ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సర్పంచ్ పెంచాల మధు కోరారు.

# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఆన్‌లైన్ పోటీలు..

విద్యార్థులకు వ్యాసరచన..ఔత్సాహికులకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల,అక్టోబర్17(సూర్యరేఖ)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం,పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు,షార్ట్ ఫిల్మ్ రూపకర్తలకు ఆన్‌లైన్‌లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు.ఈనెల 21నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఈ పోటీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

**ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్ పోటీలు..**

అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన,ప్రకృతి వైపరీత్యాల సమయంలో అందించే సేవలు, పోలీసుల కీర్తి ప్రతిష్ఠలను చాటిచెప్పే అంశాలపై ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహించనున్నారు. 2025అక్టోబర్ నుంచి 2026అక్టోబర్ వరకు తీసిన మూడు ఫోటోలను,గరిష్ఠంగా మూడు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్‌ను పోటీకి పంపవచ్చు.ఆసక్తి గల వారు ఈ నెల 28వ తేదీలోపు లింక్ ద్వారా తమ ఎంట్రీలను ఆన్‌లైన్‌లో సమర్పించాలి.

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..**

6వ తరగతి నుంచి12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 'సైబర్ నేరాల నివారణలో పోలీసు--పౌరుల పాత్ర','డ్రగ్స్ మహమ్మారి నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలి'అనే అంశాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు.డిగ్రీ,పీజీ విద్యార్థులకు 'సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర', 'తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నాపాత్ర' అనే అంశాలను కేటాయించారు.తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ భాషల్లో వ్యాసాలు రాయవచ్చు..విద్యార్థులు 7 లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసి, వ్యాసాన్ని కాగితంపై రాసి ఇమేజ్ లేదా పిడిఎఫ్ రూపంలో స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి.వ్యాసం 500 పదాలకు మించకూడదు.ఈనెల 26వ తేదీలోపు వ్యాసాలను సమర్పించాలి.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడంతోపాటు జిల్లా స్థాయిలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేస్తారు.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**

సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు,త్యాగాలను స్మరించుకోవడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల పరిధిలోని విద్యార్థులు,ఔత్సాహికులు ఈ పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను రాష్ట్రస్థాయిలో చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# రూ.11లక్షల కరెన్సీతో లక్ష్మీదేవి అలంకరణ..

గుండెపుడిలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

అణా పైసల నుంచి విదేశీ పౌండ్ల వరకు నోట్లు,నాణేలతో అమ్మవారి అలంకరణ..

భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న లక్ష్మీదేవి అవతారం..



**మరిపెడ,అక్టోబర్17(సూర్యరేఖ)** మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.ఈ సందర్భంగా సుమారు రూ.11లక్షల విలువైన కరెన్సీనోట్లు,నాణేలతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు.

**అణా పైసల నుంచి విదేశీ కరెన్సీ వరకు..**

అమ్మవారి అలంకరణలో ప్రాచీన కాలం నాటి అణా పైసల నుంచి వివిధ రకాల నోట్లు,నాణేలతో పాటు విదేశీ కరెన్సీ పౌండ్లను వినియోగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విభిన్న దేశాల కరెన్సీ నోట్లు,నాణేలతో అలంకరించిన లక్ష్మీదేవి రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.అమ్మవారి దివ్యదర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భవాని యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఓటర్ల సమస్యలపై సమీక్షా సమావేశం

ఓటర్ల సందేహాలు నివృత్తి చేసి అవసరమైన సహకారం అందించాలి: ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17 (సూర్యరేఖ):** శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన సమస్యలు,సవాళ్లు,ప్రజల అభిప్రాయాల సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,నార్నె శ్రీనివాసరావుతో పాటు వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో కలిసి మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని,వారి సందేహాలను నివృత్తి చేసి అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఓటర్లు ఇళ్లలో అందుబాటులో లేకపోవడంతో నోటీసులు అందజేయలేకపోవడం,వృద్ధులు, ఉద్యోగరీత్యా బయట ఉన్నవారు,వలస వెళ్లిన ఓటర్లకు నోటీసులు అందించడంలో ఇబ్బందులు ఎదురవడం వంటి సమస్యలను ఆయన ప్రస్తావించారు.చిరునామాలు మారినప్పటికీ పాత చిరునామాల్లో నోటీసులు రావడం,ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిన కుటుంబాల వివరాల్లో పొరపాట్లు ఉండటం,మరణించిన వారి పేర్లు ఓటరు జాబితాలో కొనసాగడం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు.అలాగే ఓటర్ల పేర్లు,వయస్సు,తండ్రి లేదా భర్త పేరు,ఇంటి నంబరు,చిరునామా వంటి వివరాల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నోటీసుల్లో కోరిన పత్రాలు అందుబాటులో లేకపోవడం,పాత రికార్డులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురవడం,నోటీసులు అందినట్లు రికార్డుల్లో చూపించినప్పటికీ వాస్తవంగా ఓటర్లకు అందకపోవడం వంటి ఫిర్యాదులను కూడా పరిశీలించాలని కోరారు.కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6 అందజేసి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించే ప్రక్రియను సులభతరం చేయాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా,సమర్థవంతంగా,ప్రజలకు అనుకూలంగా నిర్వహించేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు..

ప్రజాసేవలో మరిన్ని శిఖరాలు అధిరోహించాలి..

జన్మదిన శుభాకాంక్షలతో వెల్లువెత్తిన అభినందనలు..

శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,మీడియా మిత్రులు..











**మరిపెడ,అక్టోబర్17(సూర్యరేఖ)** మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,మీడియా మిత్రులు ఆమెను కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాల తో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోతు రవినాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ తాజుద్దీన్,మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి,నాలుగో వార్డు అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా,ఏడో వార్డు అధ్యక్షుడు బంక ప్రమోద్,బషీద్ ఖాన్,షేక్ పర్వీన్,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొని చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రగతి శ్రీపాల్‌రెడ్డి ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు.ప్రజల మన్ననలు పొందుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ప్రజాసేవలో ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.చైర్‌పర్సన్ జన్మదిన వేడుకల్లో నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,సిబ్బంది,మీడియా మిత్రులు పాల్గొనడంతో సందడి నెలకొంది.

# మున్సిపల్ సిబ్బంది సేవలకు గుర్తింపు.. మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్‌రెడ్డి ఔదార్యం..

విజయదశమి సందర్భంగా 42మంది సిబ్బందికి సొంత ఖర్చులతో చీరలు,దుస్తుల పంపిణీ..

మున్సిపాలిటీ అభివృద్ధిలో సిబ్బందే కీలకం..

మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి



**మరిపెడ,అక్టోబర్17(సూర్యరేఖ)** మున్సిపల్ సిబ్బంది సేవలను గుర్తిస్తూ మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి విజయదశమి పర్వదినం సందర్భంగా తన ఔదార్యాన్ని చాటుకున్నారు.తన సొంత ఖర్చులతో 42మంది మున్సిపల్ సిబ్బందికి చీరలు,దుస్తులను పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ...మున్సిపాలిటీ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు.పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.వారి సేవలు పట్టణ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు.విజయదశమి పండుగ సందర్భంగా సిబ్బందితో సంతోషాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో తన వంతుగా చీరలు,దుస్తులు అందించినట్లు తెలిపారు.సిబ్బంది కృషిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు.మున్సిపల్ సిబ్బంది ఇదే అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపడంతో పాటు పరస్పర ఆత్మీయతను పెంపొందిస్తాయని అన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విజయదశమి సందర్భంగా తమను గుర్తించి కానుకలు అందించడంపై మున్సిపల్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి బిక్షపతి,బానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాలక్ష్మిదేవిగా అమ్మవారి దివ్య దర్శనం..

కట్టమైసమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు.!

అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్,అక్టోబర్17 (సూర్యరేఖ)** శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి,యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...శరన్నవరాత్రుల్లో శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం సకల శుభాలకు,ఐశ్వర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిభావంతో నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపుతున్నాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,సదాల వెంకటరెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య, శివముదిరాజ్,దేవాలయం కమిటీ సభ్యులు కోరిని శ్యాం,రామకృష్ణ,తదితరులు ఉన్నారు.

# పి.ఆర్.టి.యు.టి.ఎస్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడిగా కె.రాజశేఖర్ గౌడ్ ఎన్నిక..

ఉపాధ్యాయ వర్గంలో హర్షాతిరేకాలు..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 17 (సూర్యరేఖ)** ఉపాధ్యాయ ఉద్యమంలో అంకితభావంతో పనిచేస్తున్న కె. రాజశేఖర్ గౌడ్ పి.ఆర్.టి.యు.టి.ఎస్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.గౌడ్ సామాజిక వర్గంతో పాటు ఉపాధ్యాయ సమాజానికి కూడా ఆయన ఎన్నిక కొత్త ఉత్సాహాన్ని,బలాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో విద్యారంగంలో రాజశేఖర్ గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి, నిబద్ధత,నాయకత్వ లక్షణాలు ఈ ఉన్నత బాధ్యతకు కారణమయ్యాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా పి.ఆర్.టి.యు.టి.ఎస్ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు,ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన ఆయన ప్రస్థానం యువ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంటూ,నూతన బాధ్యతలో మరిన్ని విజయాలు సాధించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# రబీ సాగుపై నీలినీడలు!



**హైదరాబాద్ :** ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇందులో వరి విస్తీర్ణం 57 లక్షల ఎకరాలకు పరిమితమైంది. ప్రభుత్వం ఆరుతడి పంటలు వేయాలని ముందే హెచ్చరించింది. అయినా రైతులు బోరుబావుల మీద ఆశలతో పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు చేతికి వచ్చే దశలో నీరు అందక పంటలు ఎండుముఖం పట్టాయి. రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి పంటలను కాపాడుకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. యాసంగి సీజన్ రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతాంగానికి అతిపెద్ద సవాలుగా మారుతోంది. ఎల్ నినో ఎఫెక్ట్ వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీనికి తోడు వేసవి కాలం కూడా తోడైతే పరిస్థితి మరింత దిగజారిపోతుంది. రబీ సాగు పూర్తిగా బోరుబావుల మీదనే ఆధారపడి ఉంటుంది. భూగర్భ జలాలు పడిపోవడం వల్ల బోర్లు సరిగ్గా పనిచేయడం లేదు. విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించారు. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయాలని చెప్పారు. ఓపెన్ మార్కెట్లో కొందామన్నా కరెంటు దొరకని పరిస్థితి ఏర్పడింది. పరోక్షంగా కోతలు తప్పవనే సంకేతాలు రావడంతో అన్నదాతల్లో ఆందోళన పెరిగింది. గత యాసంగితో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం భారీగా తగ్గే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రబీలో 50 లేదా 60 లక్షల ఎకరాలకు మించి సాగు జరిగే అవకాశం కనిపించడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రబీ సాగు క్రాప్ హాలీడే వైపు వెళుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఖరీఫ్‌లో పంటలు వేసి ఆర్థికంగా నష్టపోయిన రైతులు అప్పులపాలయ్యారు. ఇప్పుడు మళ్లీ యాసంగిలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరి దగ్గరా డబ్బులు లేవు. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ప్రైవేట్ అప్పులు చేస్తే వడ్డీలు కట్టలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో స్వచ్ఛందంగా క్రాప్ హాలీడే ప్రకటించాలా లేక ప్రభుత్వం చెప్పినట్లు ఆరుతడి పంటలు వేయాలా అని ఆలోచిస్తున్నారు. కూరగాయలు పండించినా మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర దొరుకుతుందనే నమ్మకం లేదు. మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం రైతులను మరింత కలవరపెడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త ప్రణాళికలు రచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. అధికారులు మాత్రం కేవలం వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని పదే పదే సూచిస్తున్నారు. కానీ రైతులు మాత్రం పెట్టుబడి భద్రత లేక వెనుకంజ వేస్తున్నారు. సాగునీటి సమస్యతో పాటు రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చనుంది. రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీరు సరిపోతుందా లేదా అనే సందేహం అధికారుల్లో నెలకొంది. గ్రామాలకు, పట్టణాలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారుతోంది. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ముగించుకుని రాగానే ఈ అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎలాంటి నష్టపరిహారం ప్రకటిస్తారోనని రైతులు చూస్తున్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూస్తామని హామీ ఇస్తేనే రైతులు ముందుకు వస్తారు. లేదంటే సాగుకు దూరంగా ఉండటమే మేలని భావిస్తున్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల కేవలం వ్యవసాయ రంగం మాత్రమే కాకుండా అనుబంధ రంగాలు కూడా దెబ్బతిన్నాయి. పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పశువులకు దాణా దొరకకపోవడం రైతులను కృంగదీస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ఈ క్లిష్ట పరిస్థితిని ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది, రైతులకు ఏవిధంగా భరోసా ఇస్తుంది అనేది రానున్న కాలంలో తేలనున్న ప్రధానమైన అంశం. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి సమగ్రమైన కార్యాచరణ అవసరం. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సహాయం అందించాలి. గతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించి పగటిపూటే 9 గంటల విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. లేదంటే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఆందోళనలకు దిగే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను ప్రోత్సహించి నీటిని వృథా కాకుండా చూడాలి. అధికారుల పర్యవేక్షణలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తేనే కొంతవరకు నష్టాన్ని తగ్గించవచ్చు. లేదంటే వ్యవసాయ రంగానికి కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వచ్చే యాసంగి

# తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ

అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

ఎల్ నినో ప్రభావం దృష్ట్యా వరి సాగు వద్దని రైతులకు హితవు

దళారులు, ప్రైవేట్ వ్యాపారులను నమ్మి మోసపోవద్దు

నీటి వనరులు వృధా కాకుండా గట్టి నిఘా కొనసాగించాలి



**నిజామాబాద్ :** ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ నిరంతర పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. తీవ్ర వర్షాభావం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా రబీలో వరి పంట సాగు చేయవద్దని రైతులకు హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో తాగునీటి సరఫరా, పంటల సాగు పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ప్రధాన తాగునీటి వనరులుగా ఉపయోగపడుతున్న నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలను ఏదోవిధంగా కాపాడుకోగలిగినా, రబీలో పంటలకు సాగునీరు అందించడం కష్టతరంగా మారుతుందని ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీరాంసాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో అతి తక్కువ నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున తగినంత విద్యుత్ ఉత్పత్తి జరుగక, పంటలకు కరెంటు సరఫరాకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు యాసంగిలో తక్కువ నీటి అవసరం ఉండే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలు విత్తుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జలాశయాలలో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వచ్చే పది నెలల వరకు నిజామాబాద్ నగరం సహా అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచి నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా, ప్రైవేట్ వ్యాపారులను, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి జాగ్రత్తలు సూచించారు. ఖరీఫ్ లో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వరి పంటకు ప్రస్తుతం మార్కెట్ మంచి గిట్టుబాటు ధర పలుకుతోందని, దిగుబడులు కూడా ఆశించిన మేరకు చేతికి అందుతున్నా యని అన్నారు. అయితే రైతులు తమ పంటను నగదు పద్ధతిన విక్రయించాలని అన్నారు. గతంలో రైతుల నుంచి పంట సేకరించి నగదు చెల్లించకుండా పలువురు వ్యాపారులు మోసగించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, నగదు చెల్లింపులు వెంటదివెంట జరిపే వారికే ధాన్యం విక్రయించాలని హితవు పలికారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎక్కడ కూడా నీటి వృధా జరుగకుండా గట్టి నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తా_మని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన చోట మరమ్మతులు, తాగునీటి సరఫరా పనులు వేగంగా చేపట్టేలా చూడాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అవసరమైన చోట తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప కొత్త బోర్లను తవ్వించకూడదని అన్నారు. ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని, జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశం లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నగర పాలక

## ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటుతో స్థానికంగానే మరింత మెరుగైన సేవలు

ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ :** ఆధార్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు స్థానికంగానే మరింత మెరుగైన సేవలు లభిస్తాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. నిజామాబాద్ నగరంలోని కోటగల్లి మున్నూరుకాపు సంఘం భవనంలో భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన ఆధార్ సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవలను సులభంగా, పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతో ఆధార్ సేవా కేంద్రాల విస్తరించడం జరుగుతోందని తెలిపారు. ఇదివరకు ఆధార్ సేవల కోసం హైదరాబాద్ కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం నిజామాబాద్ సహా తెలంగాణలో 10 ప్రాంతాలలో ఆధార్ సేవా కేంద్రాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చారని అన్నారు. దీనివల్ల ప్రజలు ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే సేవలు పొందేందుకు ఇవి ఉపయోగపడతాయని అన్నారు. ఆధార్ సేవా కేంద్రం ద్వారా కొత్త ఆధార్ నమోదు, ఆధార్ కార్డులో వివరాల సవరణ, చిరునామా మార్పు, పేరు, పుట్టిన తేదీ వంటి వివరాల్లో అర్హత మేరకు మార్పులు చేసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఆధార్ సేవల కోసం కేంద్రానికి వచ్చే ప్రజలు తమ వెంట అవసరమైన గుర్తింపు, చిరునామా, జనన తేదీ ధ్రువీకరణ పత్రాలను సంబంధిత సేవకు అనుగుణంగా తీసుకురావాలని తెలిపారు. వివిధ సేవలకు సంబంధించి యూఐడీఏఐ నిర్దేశించిన నిర్ణీత రుసుము మాత్రమే చెల్లించాలని సూచించారు. నిజామాబాద్ లో నూతన ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల నగర ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల వారికి కూడా ఆధార్ సంబంధిత సేవలు పొందడంలో సౌలభ్యం ఏర్పడిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకింగ్, వివిధ సేవల కోసం ఆధార్ వివరాలు అవసరం అవుతున్న దృష్ట్యా, ప్రజలు తమ ఆధార్ సమాచారాన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన సేవల కోసం నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధార్ ప్రాధికార సంస్థ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి శ్రవణ్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తీక్ కుమార్, ఆధార్ సేవా కేంద్రం ఆపరేషనల్ మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..

ఎనిమిది మంది అరెస్ట్

రూ. 42,040 నగదు, 8మొబైల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం..







**జన్నారం, అక్టోబర్17(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ లోని జన్నారం పోలీస్ స్టేషన్ పరిధి కలమడుగు గ్రామ శివారులో డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వాసనీయ సమాచారంతో నార్కోటిక్ టీమ్ టాస్కోర్స్ ఏసిపి శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సై డి.రమేష్, లచ్చన్న, ఆర్ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది కలమడుగు గ్రామంలోని పేకాట స్థావరంపై శనివారం మధ్యాహ్నం ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని టాస్కోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి రూ. 42,040 నగదు, 8మొబైల్ ఫోన్లు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి వివరాలు టాస్క్ ఫోర్స్ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ఏనుగుల శేఖర్ రివాజిపేట్, గారెల్లి సాగర్ గౌడ్ కలమడుగు, శ్రీరాముల రాజేశం కలమడుగు, జక్కుల తిరుపతి కలమడుగు, తక్కలపల్లి శ్రీనివాస్ కలమడుగు, నేరెళ్ల రాజు కలమడుగు, ఎల్.సుధాకర్ రివాజిపేట్, గోత్రాల రమేష్ శివాజీపేట్ ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని దొరికిన నగదు సెల్ఫోన్ వాహనాలు 8మందిని చట్టరీత్య చర్యల నిమిత్తం జన్నారం పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు వారు తెలిపారు.

## భీమారం సర్పంచ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు..



**చెన్నూర్, అక్టోబర్17(సూర్యరేఖ)** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని భీమారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి, పున్నం చంద్ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భవానీ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలతో పాటు బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుధ్య పనులు చేపట్టారు. జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో పరిసరాలను శుభ్రం చేయించారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఎస్సీసెల్ అధ్యక్షుడు ప్రకాష్, ఆవుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమరం భీమ్ వర్ధంతి ఏర్పాట్లను పర్యవేక్షించిన డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ

జోడేఘాట్‌లో ఏర్పాట్ల పరిశీలన..

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు

**కెరమెరి :** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని చారిత్రక జోడేఘాట్‌లో శనివారం నిర్వహించనున్న ఆదివాసీ వీరుడు కుమరం భీమ్ వర్ధంతి కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్ధంతి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు, ప్రజలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా, కార్యక్రమానికి హాజరయ్యే సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713